నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 3-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక:136 పేజీలు:6 వెల: రూ.1/-

సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా ఐఈడీ పేలుడు.. ముగ్గురు సీఆర్‌పీఎఫ్ సిబ్బందికి గాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా శక్తివంతమైన పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ఎయిర్‌లిఫ్ట్ ద్వారా రాంచీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరి పరిస్థితి నిలకడగా ఉన్నదని జార్ఖండ్ పోలీసులు తెలిపారు.

జార్ఖండ్ పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లా పరిధిలోని లతేహార్ జంగిల్‌లో జార్ఖండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ దళాల సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. అక్కడ ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఐఈడీ పేలినట్లు అధికారులు గుర్తించారు. ఈ పేలుడులో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన జవాన్లను చికిత్స నిమిత్తం రాంచీలోని ప్రభుత్వ దవాఖానకు ఎయిర్‌లిఫ్ట్ ద్వారా తరలించారు. ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉన్నదని జార్ఖండ్ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి పలు ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన వారిలో రాకేశ్ పాఠక్, బీడీ అనల్, పంకజ్ యాదవ్ ఉన్నారు.'రూ.కోటి రివార్డు ఉన్న మిసిర్ బెస్రాతో పాటు సీపీఐ (మావోయిస్ట్) అగ్రనేతలు మేరల్‌గడ, హతిబురు గ్రామాల మధ్య అడవిలో సమావేశమైనట్లు మాకు సమాచారం అందింది. దాంతో సీఆర్‌పీఎఫ్, జార్ఖండ్ జాగ్వార్, జిల్లా సాయుధ బృందంతో కూడిన సంయుక్త బృందం గాలింపు చేపట్టాయి.

విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

–రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

రంగారెడ్డి ఫిబ్రవరి 2)ఎక్స్ ప్రెస్ న్యూ స్):విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల రాచాలూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు–మనబడి కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మౌలిక వసతులను రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరనాథ్ రెడ్డి, విద్యా శాఖ సెక్రెటరీ వాకటి కరుణ, విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యాభివృద్ధికై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రిక లాంటి మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టి రాష్ట్రములో 26 వేల పాఠశాలలకు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడుతలో 9 వేల పాఠశాలలను ఎంపిక చేయడం జరిగినదని, అందులో భాగంగా రంగరెడ్డి జిల్లాలో 464 పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించిందని ఇది చారిత్రాత్మకమని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిందుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటగా రాచాలూరు గ్రామంలో ప్రారంభించడం జరిగిందని పిల్లలు అందరూ పాఠశాలకు వచ్చి బాగా చదవాలన్నారు. ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించేందుకు త్రాగునీటి వసతితోపాటు మరుగుదొడ్లు కిచెన్ షెడ్ల నిర్మాణాన్ని చేపట్టిందని అన్నారు. విద్యతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ 7200 కోట్లను మంజూరు చేసి అభివృద్ధి చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మంత్రి అన్నారు. పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలు,మరమ్మతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని చెప్పారు. డ్యూయల్ డెస్క్ బెంచ్ లు, గ్రీన్ బోర్డులు, విద్యుదీకరణ, టాయిలెట్స్ నిర్మాణం, కిచెన్ గదుల నిర్మాణం, తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి సదుపాయాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని తెలిపారు. సామాన్య మధ్య తరగతి పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పాఠశాలకు హాజరై విద్యాబోధన చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి 1 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి టీచర్లకు శిక్షణ ఇచ్చి బోధన చేపట్టడం జరిగినదని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. జిల్లాలోని మిగతా పాఠశాలలకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సెలవులు వస్తే పాఠశాల ఆవరణ ఏలాంటి చెత్తాచెదారం ఉండకుండా, ఇతరులు ఎవ్వరు కూడా కాంపౌండ్ లోకి రాకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని గ్రామస్తులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో ఆలోచించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని దాదాపు 22 లక్షల ఖర్చు చేసి అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తమ గురు తన బాధ్యతను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, డి ఆర్ డి ఏ ప్రభాకర్ రాచలూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ చారి స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఇక నుంచి పోలీస్ అనుమతి తప్పనిసరి

హైదరాబాద్ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నగరంలోని పలు గోదాంలలో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్న నేపథ్యంలో గోదాంలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిబంధనలు ఉల్లఘించి నడుస్తున్న వేలాది గోదాంలను ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో గోదాం యజమానుల కు నోటీసులు జారీ చేయాలని అధికారుల)కు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. నోటీసుల తరువాత నిబంధనలు పాటించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో సెంట్రల్ జోన్‌లో గోదాం యజమానులకు నోటీసులు ఇస్తామని డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ కు ఇక నుంచి పోలీస్ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.

త్వరలో ఫ్రంటు ఏర్పాటు:ఆధార్ పార్టీ అధ్యక్షుడు శేషగిరి గౌడ్

హైదరాబాద్ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ బహుజన రాజ్యం పార్టీ అధ్యక్షుడు లాలూ నాయక రామావత్ మరియు పడాల శ్రీనివాస్ గౌడ్ కలసిదర్గా చిన్న గౌడ్ తెలుగు జనతా పార్టీ అధ్యక్షుడిని షేక్పేట్ దర్గా లోని వారి స్వగృహంలో కలిసి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో భావ సారూపం కలిగిన పార్టీలన్నీ ఫ్రంట్ గా ఏర్పాటు చేసుకొని ఎన్నికల బరిలో వెళ్లడానికి కార్యాచనకై చర్చించారు త్వరలోనే మరికొన్నిసార్లు సమావేశమై ఫ్రంట్ పేరు ఆఫీసు మేనిఫెస్టో కార్యాచరణ విషయమై చర్చించి ప్రజల్లో వెళ్లనున్నట్లు శేషగిరి గౌడ్ గారు తెలిపారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు రాజకీయ అడ్వైజర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

బడ్జెట్‌లో దేశాభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు కనపడటంలేదు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం నిన్న బడ్జెట్ ప్రవేశపెట్టింది.. అందులో దేశాభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు కనపడటంలేదని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో ఎన్నికల కోసమే ప్రభుత్వాలు పనిచేస్తాయని విమర్శించారు. చైనా, జపాన్ లాంటి దేశాలు అభివృద్ధిలో ముందున్నాయని చెప్పారు. భారత్‌లో ఆర్థికాభివృద్ధి కన్నా.. రాజకీయాలపై దృష్టి పెడతారు. అయితే ఇతర దేశాల్లా మన దేశంలోనూ ఆర్థిక అభివృద్ధిపై దృష్టిసారిస్తే నంబర్ వన్‌గా ఎదుగుతామని వెల్లడించారు. ప్రపంచంలో గుర్తించదగిన బ్రాండ్స్ మన దేశం నుంచి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఎన్‌హెచ్ఆర్డీ 'డీకోడ్ ది ఫ్యూచర్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సుకు మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మనదేశంలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. మొత్తం జనాభాలో 60 శాతం మంది యువతేనని తెలిపారు. దేశంలో యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నదని వెల్లడించారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆలోచన చేయడం లేదన్నారు.

సింగపూర్ విస్తీర్ణంలో హైదరాబాద్ కన్నా చిన్నగా ఉంటుంది. అయినా అభివృద్ధిలో మాత్రం వేగంగా ముందుకెళ్తున్నదని చెప్పారు. గత ఎనిమిదేండ్లుగా అభివృద్ధిలో దూసుకపోతున్న తెలంగాణ.. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నది. దేశ జీడీపీలో 5 శాతం వాటా తెలంగాణదే అని తెలిపారు. 4.6 ట్రిలియన్ ఎకానమీకి తెలంగాణ చేరుకుందన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజిన్ గ్రోత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. టీఎస్ఐపాస్ ద్వారా పదిహేను రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. 15 రోజులు దాటితే సంబంధిత అధికారి నుంచి రోజుకు రూ.వెయ్యి చొప్పున ఫెనాల్టీ వసూలు చేస్తున్నామని చెప్పారు. గత 75 ఏండ్లలో ఏ ప్రభుత్వం ఇలా చేయలేదన్నారు. అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ ప్రఖ్యాతిచెందిన సంస్థల తమ రెండో అతిపెద్ద క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాయన్నారు.

ఆన్‌లైన్ టికెట్ల విధానం ద్వారా కీసరగుట్టలో స్వామివారి దర్శనం : మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 2: మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని కీసరగుట్ట క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఈ సంవత్సరం నుంచి భక్తులకు ఆన్‌లైన్ టికెట్ల ద్వారా దర్శనం కల్పిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసరగుట్టలోని కల్యాణ మంటపంలో జాతర ఏర్పాట్లపై గురువారం ఆలయ నిర్వాహకులు, అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు.

ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు ఆరు రోజుల పాటు జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభోపేతంగా నిర్వహిస్తామని తెలిపారు. నగరానికి అతి చేరువలో ఆలయం ఉండడంతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 5 నుంచి 7లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ సంవత్సరం పాసుల బదులు ఆన్‌లైన్ విధానం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశామని వివరించారు.

స్వామివారి దర్శనం రూ.500, అభిషేకానికి రూ.800, కల్యాణోత్సవం రూ.1200లను ఆన్‌లైన్‌ద్వారానే చేసుకొనే వెసులుబాటును కల్పించామన్నారు. యాదాద్రి తరహాలో కీసరగుట్ట ఆలయంలో కూడా స్వామివారికి ఫోన్‌పే, స్కానింగ్ ద్వారా విరాళాలు అందజేయవచ్చని సూచించారు. బ్రహ్మోత్సవాల కోసం రూ.కోటి మంజూరు చేయాలని కోరగా సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని మంత్రి స్పష్టం చేశారు.

కీసరగుట్టకు సంబంధించిన వెబ్‌సైట్‌ను, ఫోన్‌పేలను, ఆన్‌లైన్ సిస్టమ్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఆలయ చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీసు, ఆర్‌అండ్‌బీ, సానిటేషన్, ట్రాఫిక్, హెల్త్, సాంస్కృతిక శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి కీసరగుట్ట గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకీ, కీసర ఆర్డీవో రవికుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణులకు ఉపాధి లేకుండా చేస్తున్న కేంద్రం : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 2: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టగొట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపు భారీగా తగ్గడమే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉపాధి హామీ పథకం సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు.

బుధవారం ప్రకటించిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేంద్రం కేవలం రూ. 60 వేల కోట్లు కేటాయించిందన్న ఎమ్మెల్సీ కవిత, గత ఐదేళ్ల బడ్జెట్‌లో ఇదే అతి తక్కువ అని విమర్శించారు. 2020–21లో రూ. 1,10,000 కోట్లు, 2021–22లో రూ. 98,000 కోట్లు, 2022–23లో రూ. 89,400 కోట్లు, 2023–24లో రూ. 60,000 కోట్లు కేటాయించి, దశల వారీగా ఉపాధి హామీ పథకానికి బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుకు కనీసం రూ. 2.72 లక్షల కోట్లు అవసరం ఉండగా, బడ్జెట్‌లో కేవలం రూ. 60 వేల కోట్లు కేటాయించడం దేనికి సంకేతమని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. గత తొమ్మిదేళ్లలో గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించని బీజేపీ ప్రభుత్వం, ఉన్న ఉపాధి కార్యక్రమాలను సైతం అమలు చేయడం లేదన్నారు. ప్రజలకు వీలైనంత ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సహకరించడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు.

ఉపాధి హామీ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధి హామీ పథకం జేఏసీ చైర్మన్ యలబద్రి లింగయ్య, కో చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి , విజయ్ కుమార్ , రఘు , సర్దార్ సింగ్ , అంజి రెడ్డి , సుదర్శన్ మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రూప్–4 పరీక్ష తేదీని ప్రకటించిన టీఎస్‌పీఎస్‌సీ

హైదరాబాద్, ఫిబ్రవరి 2:। రాష్ట్రంలో నిర్వహించనున్న గ్రూప్–4 పరీక్ష తేదీని టీఎస్‌పీఎస్‌సీ (రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్) గురువారం ప్రకటించింది. జులై 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. పేపర్–1 పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కాగా, పేపర్–2 పరీక్ష మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొంది. గ్రూప్–4 పరీక్షకు ఇప్పటికే 9 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రాథమికంగా నిర్ణయించారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఈ పరీక్ష ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో 8 వేలకు పైగా ఉద్యోగాల కోసం ఈ గ్రూప్–4 పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్, వార్డ్ ఆఫీసర్ తదితర ఉద్యోగాలు ఉన్నాయి. వీటన్నింటి కోసం డిసెంబర్ 1న నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తుల ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. రేపటితో దరఖాస్తుల ప్రక్రియ ముగియనుంది. భారీ ఎత్తున అభ్యర్థులు పోటీ పడుతుండటంతో పరీక్షలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ డాక్టర్ హరీష్

రంగారెడ్డి, ఫిబ్రవరి 2: కలెక్టర్ డాక్టర్ హరీష్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ అమోయ్ కుమార్ డాక్టర్ హరీష్ కు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ హరీష్ ను జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ అమోయ్ కుమార్ కు వీడ్కోలు పలికారు. మూడేళ్లపాటు ఆయన జిల్లా కలెక్టర్ గా పనిచేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎమ్మెల్యే జీఎంఆర్



మెదక్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విజ్ఞాన సముపార్జన కోసం గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శాఖ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డితో కలిసి గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు విడుదల అవుతున్నాయని, ఇందుకు అనుగుణంగా నిరుద్యోగుల కోసం పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతోందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలను మేలుకోలిపె జాగృతజ్యోతులుగా, సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, సాంఘిక ఉద్యమాలకు వ్యూహ నిర్మాణ స్థావరాలుగా గ్రంథాలయాలు దేదీప్యమానంగా వెలుగొందాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు వైద్యరంగానికి ప్రాధాన్యం : మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 2:తెలంగాణ సమాజం ఆరోగ్యవంతంగా ఉండేందుకు వైద్యరంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మెడికల్ కళాశాలలో వైట్ కోట్ ఉత్సవం లో పాల్గొని వైద్య విద్యార్థులకు వైట్‌కోటులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నారని అన్నారు.

ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో భాగస్వామ్యమై కేసీఆర్ కలలను నిజం చేయాలని అన్నారు. వైద్యానికి ఆమడ దూరంలో ఉన్న సూర్యాపేట ను మెడికల్ హబ్ గా చేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వైద్య విద్యలో ఎంబీబీఎస్ నుంచి పీజీ వరకు విద్యార్థులు సూర్యాపేట కు రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 160 కోట్లు విడుదల చేసిందన్నారు.

ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న మెడికల్ కళాశాల భవనాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. నర్సింగ్ కాలేజ్ ను కూడా ప్రస్తుతం ఉన్న మెడికల్ కాలేజ్ ప్రాంగణం లో నిర్మించి మెడికల్ హబ్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ శారద, సూపరింటెండెంట్ మురళీధర్ రెడ్డి, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం



శం॥ రచనమధ్యాటను-త్రు
వచనమధ్యాట-గాటను-చనదుర్నాటంబున్
వచనము నంపించుటలో
కుచరాత్రుండైన తప్పెరుద్రస్వామీన్ ॥

(ఫిబ్రవరి 3 కన్నడ రచయిత తిప్పెరుద్రస్వామి జననం..) –రాధశ్రీ సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

ఉచిత ప్రజారోగ్య నినాదం ఉత్త మాటేనా?!

(ఇటీవల విడుదలైన 'గ్రామీణ ఆరోగ్య గణాంకాల నివేదిక 2021-22' ఆధారంగా)

భారత కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ విడుదల చేసిన తాజా 'గ్రామీణ ఆరోగ్య గణాంకాల నివేదిక 2021-22(రూరల్ హెల్త్ స్టాటిస్టిక్స్ 2021-22)' వివరాలు పలు ఆశ్చర్యకర, ఆందోళనకర అంశాలను వెల్లడించింది. ఈ నివేదికలో భారతదేశ గ్రామీణ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, వైద్య ఆరోగ్య రంగంలో మానవ వనరుల వివరాలను క్షుణ్ణంగా విశ్లేషించింది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల 'ఆరోగ్య నియంత్రణ సమాచార వ్యవస్థ(హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్‌మేషన్ సిస్టమ్స్)' గణాంకాలను క్రోడీకరిస్తూ 1992 నుంచి ప్రతి ఏట ఈ నివేదికలను విడుదల చేయుట ఆనవాయితీగా మారింది.

గ్రామీణ భారత ప్రజారోగ్య సమస్యలు:

గ్రామీణ భారతంలో వైద్య ఆరోగ్య వసతులు, అందుబాటులో ఉన్న మౌళిక సదుపాయాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది లభ్యత లాంటి అంశాలను విశ్లేషించింది. దేశవ్యాప్తంగా విస్తరించిన పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల వైద్య ఆరోగ్య వసతులు, మానవ వనరుల గణాంకాలను విశ్లేషించడం, లోటుపాట్లను గుర్తించడం, మౌళిక సదుపాయాలను పెంచడం, వైద్యులు/సిబ్బంది కొరతను తీర్చడానికి ఈ వార్షిక నివేదికలు దోహదపడతాయి. గ్రామీణ ఆరోగ్య గణాంకాలు : 2021-2022 నివేదికలో మాతాశిశు ఆరోగ్యం, ఇమ్యునైజేషన్, కుటుంబ నియంత్రణ, సేవల విస్తరణ, కౌమార యువత ఆరోగ్యం, పేషంట్ సేవలు మె?దలగు అంశాలతో కూడిన గణాంకాలను పొందుపరిచారు. దీనితో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల్లో రోగుల రేటు, బ్లడ్ రిప్లేస్‌మెంట్ రేటు, బ్రెస్ట్ ఫీడింగ్ రేటు, శస్త్రచికిత్స అనంతర ఇన్‌ఫెక్షన్ రేటు లాంటి అంశాలు కూడా ఈ నివేదికలో పొందుపరచబడ్డాయి.

భారతంలో ప్రజారోగ్య వసతులు:

దేశవ్యాప్తంగా ప్రత్యేక వైద్యులు, మౌళిక సదుపాయాల కల్పనలో నెలకొన్న కొరతను నివేదిక బట్టబయలు చేసింది. సగటున ప్రతి 5,691 మంది ప్రజలకు ఒక ప్రజారోగ్య ఉపకేంద్రం (సబ్‌సెంటర్), ప్రతి 36,049 మందికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ప్రైమరీ హెల్త్ సెంటర్, పీహెచ్‌సి), ప్రతి 1,64,027 మందికి ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ నిబంధనలు, నియమాల ప్రకారం ప్రతి 300-5000మందికి ఒక ప్రజారోగ్య ఉపకేంద్రం, 20,000-30,000 మందికి ఒక పిహెచ్‌సి, ప్రతి 80,000-1,20,000 మందికి ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉండాలని నిర్దేషించారు. దాదాపు సగం పిహెచ్‌సీలు 24 గంటల పాటు సేవలు అందించడం జరుగుతున్నది. మె?త్తం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 541 మాత్రమే నాలుగు రకాల స్పెషలిస్ట్ సేవలను అందిస్తున్నాయి. 2021లో 31,716 మంది ప్రభుత్వ వైద్యులు ఉండగా 2022లో 30,640కి తగ్గడం జరిగింది. దేశ నలుమూల 1.54 లక్షల 'హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు' పని చేస్తున్నట్లు, వీటి ద్వారా 12 హెల్త్ ప్యాకేజీల ద్వారా ఉచిత ఔషధాలు/నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మంత్రిత్వశాఖ వెల్లడిస్తున్నది. కాన్సర్, మధుమేహం, హైపర్‌టెన్షన్ లాంటి వ్యాధుల నిర్ధారణ కూడా ఉచితంగా చేస్తున్నారు. హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల ద్వారా లక్షకు పైగా ఆరోగ్య సిబ్బంది 'ఈ-సంజీవని టెలీసర్వీసెస్'ను నిత్యం అందిస్తున్నట్లు తలుస్తున్నది. దేశవ్యాప్తంగా 1,61,829 సబ్ సెంటర్లు (1,57,935 గ్రామీణ, 3894 పట్టణ) ఉన్నాయి. దేశంలో 31,053 పిహెచ్‌సీలు (24,935 గ్రామీణ, 6118 పట్టణ), 6064 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (5480 గ్రామీణ, 584 పట్టణ), 1275 సబ్‌డివిజనల్/జిల్లా ఆసుపత్రులు, 767 జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి.

పట్టణ ఆరోగ్య గణాంకాలు:

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (అర్బన్ పిహెచ్‌సి) 18.8 శాతం డాక్టర్లు, 16.8 శాతం ఫార్మసిస్టులు, 16.8 శాతం టెక్నీషియన్ల కొరత ఉందని తేలింది. ప్రతి పట్టణ పిహెచ్‌సి ద్వారా 50,000-75,000, ప్రతి అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా 2,50,000-5,00,000 మంది ప్రజలు వైద్య ఆరోగ్య సేవలు పొందుతున్నట్లు పేర్కొనబడింది. ప్రతి 4-5 అర్బన్ పిహెచ్‌సిలకు ఒక అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉన్నట్లు గమనించారు.

గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత:

2005లో ప్రారంభించబడిన 'నేషనల్ రూరల్ హెల్త్ మిషన్' ద్వారా పీహెచ్‌సీల్లో అలోపతి డాక్టర్ల సంఖ్య 20,308 (2005) నుంచి 30,640 వరకు (50.9 శాతం పెరగడం) పెరగడం హర్షదాయకం. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అవసరం కన్న 80 శాతం వరకు స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉందని, ఈ సెంటర్లలో సర్జరీ, గైనకాలజీ, పెడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ రంగాల్లో స్పెషలిస్ట్ వైద్యులు ఉండాలనే నియమం ఉన్నది. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 6,064 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో తీవ్ర స్పెషలిస్ట్ డాక్టర్ల కొరతతో ప్రజారోగ్యం పడకేస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. వీటిలో సర్జన్లు 83.2 శాతం, స్త్రీవైద్య నిపుణులు 74.2 శాతం, ఫిజీసియన్స్ 79.1 శాతం, పెడియాట్రిక్స్ 81.6 శాతం కొరత ఉన్నట్లు తేలడమే కాకుండా పిహెచ్‌సి/సబ్‌సెంటర్లలో కూడా మహిళ హెల్త్ వర్కర్లు, నర్సింగ్/మిడ్‌వైఫ్స్ కొరత 14.4 శాతం వరకు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. స్పెషలిస్ట్ డాక్టర్ల కొరతలో యూపీ, రాజస్థాన్, యంపీ, గుజరాత్, ఒడిసాలు ముందున్నాయి. అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 46.9 శాతం స్పెషలిస్టులు, 14.7 శాతం జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్స్, 49.3 శాతం రేడియోగ్రాఫర్స్, 3.9 శాతం ఫార్మసిస్టులు, 7.2 శాతం ల్యాబ్ టెక్నీషియన్లు, 5.3 శాతం స్టాఫ్ నర్సుల కొరత ఉన్నది.

ప్రజారోగ్యం, ఉచిత విద్య, నిరుద్యోగం, అధిక జనాభా, లింగ వివక్ష, పేదరికం లాంటి పలు సమస్యలను తీర్చవలసిన కనీస బాధ్యత భారత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గుర్తించాలి. ఆసుపత్రులు, వైద్య పరికరాలు, ప్రజారోగ్య కేంద్రాలు, వైద్యులు/సిబ్బంది కొరతతో ప్రజారోగ్యం పడకేయడంతో ప్రైవేట్ ఆసుపత్రులు/వైద్యులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. పేదరికంలో సతమతం అవుతున్న బడుగులకు వైద్య ఖర్చులు మోయలేని భారంగా నిలుస్తున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వాలు కనీస ప్రజారోగ్య వసతులను దేశ నులుమూలల ఏర్పాటు చేయాలని, ఆరోగ్య భారత నిర్మాణానికి వడివడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

రెండు సంవత్సరాల తరువాత అసెంబ్లీలో అడుగుపెట్టనున్న గవర్నర్

హైదరాబాద్ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ తెలంగాణ బడ్జెట్ సమావేశాలు 3న ప్రారంభం కానున్నాయి. గత అసెంబ్లీలకు కొనసాగింపుగానే బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నా... ఈసారి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. ఇటీవల బీఆర్ఎస్ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్వయంగా వెళ్లి బడ్జెట్ సమావేశాలకు ఆహ్వానించారు. దీంతో రెండు సంవత్సరాల తరువాత గవర్నర్ తమిళ సై అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు.అయితే గతంలో గవర్నర్ ప్రసంగం సాదాసీదాగానే ఉండేది. ప్రభుత్వం చేసిన.. చేయబోయే కార్యక్రమ వివరాలను చదివేవారు. కానీ ఇటీవల తెలంగాణలో రాజ్ భవన్ ప్రగతి భవన్ ల మధ్య ఏర్పడిన వివాదాలు కోర్టుకెక్కాయి. ఆ తరువాత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో గవర్నర్ ప్రసంగం ఎలా ఉంటుంది..? ప్రభుత్వం ఇచ్చిన పత్రాలే చదువుతారా..? లేక అందులో సవరింపులు కోరుతారా..? అనేది చర్చనీయాంశంగా మారింది.గవర్నర్ తమిళ సై సీఎం కేసీఆర్ మధ్య ఐదారు నెలలుగా వివాదాలు కొనసాగుతున్నాయి. దీంతో కేసీఆర్ గవర్నర్ లేకుండానే కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. గత బడ్జెట్ సమావేశాలు గవర్నర్ స్పీచ్ లేకుండానే పూర్తి చేశారు. ఈసారి కూడా అలాగే కొనసాగించాలని నిర్ణయించారు. కానీ కొన్ని బిల్లులతో పాటు బడ్జెట్ కు గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో ప్రభుత్వం బడ్జెట్ కు అనుమతించాలని కోర్టుమెట్లెక్కింది. ఇరు వర్గాల వాదనలు విన్న తరువాత న్యాయమూర్తుల సమక్షంలో చర్చలు జరిగాయి. ఆ తరువాత ప్రభుత్వం వేసిన పిటిషన్ తో పాటు గవర్నర్ ప్రసంగం ఉంటుందని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.అయితే గవర్నర్ ప్రసంగం కాపీని ప్రభుత్వం రూపొందిస్తోంది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన పథకాల గురించి వివరిస్తారు. అలాగే చేపట్టబోయే పథకాల గురించి చెబుతారు. వీటి సారాంశాన్ని గవర్నర్ ప్రసంగంలో చేర్చుతారు. అయితే గవర్నర్ ప్రసంగంలో కేంద్రం పై విమర్శలను కూడా ఉంటాయని కొందరు అనుకుంటున్నారు. కానీ అలాంటి వ్యాఖ్యలు గవర్నర్ చదువుతారా..? లేదా అలాంటి విషయాలు తనకు కనిపిస్తే వాటిని చదవకుండా దాటవేస్తారా..? అనేది తెలియాల్సి ఉంది.

ఇదిలా ఉండగా తెలంగాణ బడ్జెట్ 2023-24 కు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. మూడో తేదీన ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తరువాత రెండు రోజుల విరామం తీసుకొని 6న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇన్ని రోజులు ఏర్పడిన వివాదాల కారణంగా గవర్నర్ బడ్జెట్ కు ఆమోదం తెలపలేదు. ఇప్పుడు వివాదం సమసినందున ఆమోదించారు. ఈ బడ్జెట్ సమావేశాలో మొత్తం 9 రోజులు సాగనున్నాయి. ఈనెల 3న ప్రారంభమై 14న ముగియనున్నాయి.

బడ్జెట్ ప్రకారం ధరలు పెరిగేవి- తగ్గేవి

న్యూ డిల్లీ ఫిబ్రవరి2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వచ్చే ఏడాదే ఎన్నికలు ఉండడంతో ఈసారి మోడీ సర్కార్ జనాలకు వాతలు పెట్టకుండా వారికి ఊరటనిచ్చే బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో కొంత జాగ్రత్త పడింది. మెజార్టీ ప్రజలు వాడే వస్తువుల ధరలు తగ్గించింది. విలాస వస్తువులపై ధరలు పెంచేసింది.ప్రభుత్వం తాజాగా కొన్నింటిపై దిగుమతి సుంకాల రాయితీ కల్పించి వాటి ధరలు తగ్గేలా చేసింది. మరికొన్నింటిపై పన్ను భారం వేయడంతో వాటి ధరలు భారీగా పెరిగాయి.కేంద్రబడ్జెట్ 2023 ప్రకారం.. ఏయే వస్తువల ధరలు తగ్గుతాయి.? వేటిపై భారం పడనుందనే విషయాన్ని ఒకసారి పరిశీలిద్దాం.. కెమెరా లెన్సులపై కస్టమ్స్ సుంకంపై ఏడాది పాటు మినహాయింపును ఇచ్చారు. టీవీ పార్టులపై ప్రస్తుతం ఉన్న 5 శాతం కస్టమ్స్ సుంకాన్ని 2.5 శాతానికి తగ్గించారు. దీంతో వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. వెండిపై దిగుమతి సుంకాన్ని పెంచడంతో దాని ధర పెరుగనుంది.

లిథియం అయాన్ బ్యాటరీలకు అవసరమైన సామాగ్రిపైనా కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. రొయ్యల ఆహార ఉత్పత్తుల దిగుమతిపైనా కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు. దీంతో దేశీయంగా తయారు చేసే వాటి ధరలు తగ్గుతాయి.

-బడ్జెట్ ప్రకారం ధరలు పెరిగేవి ఇవే

బంగారం, ప్లాటినం వస్తువులు, వెండి ఉత్పత్తులు,-రాగి, తుక్కు,-సిగరెట్లు,-టైర్లురబ్బరు,-ఎలక్ట్రిక్ చిమ్నీలు

బడ్జెట్ ప్రకారం ధరలు తగ్గేవి ఇవే

మొబైల్, ల్యాప్ టాప్, డీఎస్ఎల్ ఆర్ ల కెమెరా, లెన్సులు,-టీవీ ప్యానెల్ పార్టులు,-ఎలక్ట్రిక్ వాహనాలు,-దేశీయంగా ఉత్పత్తి చేసే రొయ్యల ఆహారం-డైమండ్ ల తయారీ వస్తువులు

బిసిల మహా ధర్నా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరు కావాలి

-ఢిల్లీ బీసీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ ను సన్మానించిన ఆర్ కృష్ణయ్య

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2(ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఈ నెల 8, 9 ఢిల్లీ లో జరిగే బిసిల మహా ధర్నాకార్యక్రమాలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలంటూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈరోజు ఢిల్లీలోని ఆయన అధికార నివాసంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన కర్రి వేణుమాధవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య ఆయనను శాలువాతో సన్మానించి భవిష్యత్తు బీసీ ఉద్యమాలు ఢిల్లీలో పటిష్టంగా విజయవంతంగా చేయాలని ఆశీర్వది ంచారు .పలు అంశాలపై వైఎస్ఆర్సిపి లోక్ సభ పక్ష నాయకుడు మిథున్ రెడ్డి గారితో రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ గారితో రాజ్యసభ సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు మోపిదేవి వెంకటరమణ , పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ,నందిగామ సురేష్ గారు లావు శ్రీకృష్ణదేవరాయలు , ఎం వి వి సత్యనారాయణ అరకు పార్లమెంటు సభ్యురాలు జి మాధవి , పలు విషయా లపై ఆర్ కృష్ణయ్య చర్చించారు. ఈ చర్చల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ప్రోగ్రామింగ్ కమిటీ ఇన్చార్జ్ కర్రి వేణుమాధవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి జబ్బల శ్రీనివాసులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వరికుప్పల భాషయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికారి ప్రతినిధి ఢిల్లీ బీసీ కార్యక్రమాల ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బీసీ కార్యక్రమాలను ఇప్పటిదాకా పని చేసిన సీనియర్ నాయకులు అందరితో కలుపుకొని ఎనిమిదో తారీకు చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు బీసీ కులగన బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కొరకు జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవుతారని 9వ తారీకు బీసీ సమస్యలపై పలు రాజకీయ పార్టీలు మరియు జాతీయ స్థాయిలో బీసీ నాయకులు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జాతీయస్థాయిలో ఉన్నటువంటి బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

ధరణి పోర్టల్‌లో మారిపోతున్న నిజమైన పట్టాదారు రైతుల పేర్లు

హైదరాబాద్ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెవెన్యూ కార్యాలయాలకు ఇక రోజుల కొద్దీ తిరగనక్కర్లేదు.. ఆఫీసర్ల కోసం వేచి చూడనక్కర్లేదు.. ఒక్కరోజులో మీ సమస్యలు ఆన్ లైన్లో పరిష్కారమవుతాయి.. అంటూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో రైతులు సమస్యలు తీరడం అటుంటి.. మరిన్ని ఎక్కువవుతున్నాయి. నిజమైన పట్టాదారులుగా ఉన్న రైతులు పేర్లు మారిపోతున్నాయి. తమ పేర్లు ఎలా మారాయని.. కరెక్షన్ చేయాలని బాధిత రైతులు తహసీల్దార్ల ఆఫీసుల చుట్టూ తిరుతున్న ఫలితం లేదు. తామేం చేయలేమంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. దీంతో ఈ తప్పిదాలపై ఎవరిని సంప్రదించాలి..? ఈ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి..? అని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ధరణిలో పేర్ల మార్పిడి సంఘటనలు ఎక్కువగా ఖరీదైన ఏరియాల్లోనే జరుగుతున్నాయి. అప్పటి వరకు పట్టించుకోని భూములకు ఒక్కసారిగా డిమాండ్ రావడంతో కొందరు వాటిని తమ పేరున రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు.ఇప్పటికే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం శంకర్ పల్లిలో ఎక్కువగా ఇలా జరిగాయి. తాజాగా వరంగల్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. అందులో పాగా వేసేస్తున్నారు కొందరు. నిజమైన పట్టాదారులు అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆ ఫైళ్లు పెండింగులో ఉండేలా రాజకీయ ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు.భూ సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ధరణి యాప్ పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 33 మాడ్యూళ్లను చేర్చి ఆయా సమస్యకు పేజీకి కేటాయించారు. ప్రతీ ఫిర్యాదుకు రూ.1000 వసూళ్లు చేస్తున్నారు. అయితే రైతులు తమ సమస్యను ఎందులో ఫిర్యాదు చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. గతంలో తమ సమస్యను వీఆర్ఏ వీఆర్వో కు విన్నవించేవారు. అక్కడ పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయి వరకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు ఆన్ లైన్ కావడంతో కొందరు రైతులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడకముందు నుంచి పట్టాదారులుగా ఉన్నవారు ఇప్పుడు తమ వివరాలు చూసుకుంటే మారిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అంతకుముందు వారసత్వంగా జారీ అయిన పట్టా వచ్చి.. ఆ తరువాత రైతు బంధు కూడా తీసుకున్న వారు ఖాతాలో ఇప్పుడు ఇతర గ్రామానికి చెందిన వారి వివరాలు ఉండడంతో షాక్ తింటున్నారు. ఇటీవల వరంగల్ జిల్లాలో ఇవి ఎక్కువ కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో తమ ఖాతాల్లో తమ పేర్లు ఉన్నాయో.. లేవో తెలుసుకోవడానికి కార్యాలయాల బాట పడుతున్నారు.

అధిక ద్రవ్యోల్బణానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్

న్యూ డిల్లీ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2022-23లో తెలంగాణ దేశంలోనే అత్యధిక ద్రవ్యోల్బణం రేటును కలిగి ఉంది. నివేదిక ప్రకారం.. తెలంగాణ ద్రవ్యోల్బణం 2022 ఏప్రిల్ డిసెంబర్ మధ్య 8.7 శాతంగా ఉంది. అదే కాలానికి జాతీయ సగటు 6.8 శాతంగా ఉంది. ఆర్థిక సర్వే నివేదికపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ స్పందించారు. అధిక ద్రవ్యోల్బణానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ద్రవ్యోల్బణం పెరగడానికి ఇంధనమే ప్రధాన కారణమని సంజయ్ అన్నారు. "కేంద్రం మెజారిటీ రాష్ట్రాలు పెట్రోల్/డీజిల్ ధరలపై వ్యాట్ తగ్గించినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం తగ్గించదు. కేసీఆర్ సామాన్యులపై భారం మోపుతూనే ఉన్నారు.

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 9.2 శాతంగా ఉండగా.. పట్టణ ప్రాంతాల్లో 8.3 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. తెలంగాణ పశ్చిమ బెంగాల్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ హర్యానా ఆంధ్రప్రదేశ్ 2022-23లో ముఖ్యంగా అధిక ద్రవ్యోల్బణాన్ని నమోదు చేశాయి. ద్రవ్యోల్బణం పెరగడానికి ఇంధనం ధరలు దుస్తులు ధరల పెరుగుదల ప్రధాన దోహదపడ్డాయి. ఏప్రిల్-డిసెంబర్ 2022 మధ్య తెలంగాణ కర్ణాటక తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అకాల భారీ వర్షాల కారణంగా పంట నష్టం సరఫరాలో అంతరాయం కారణంగా టమోటాల ధరల కారణంగా ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక దోహదపడే అంశంగా మారింది. పార్లమెంటు ఉభయ సభల సయోయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని బహిష్కరించినందుకు కూడా బండి సంజయ్ బిఆర్ఎస్ను నిందించారు. రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఒక ఆదివాసీ మహిళ పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పుడు బీఆర్ఎస్ ప్రసంగాన్ని బహిష్కరించడం సిగ్గుచేటు అని పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ట్వీట్ చేశారు.రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించినందుకు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా బీఆర్ఎస్పై నిప్పులు చెరిగారు. "గౌరవనీయ రాష్ట్రపతి మొదటి ఉమ్మడి ప్రసంగాన్ని దాటవేయడం భారతదేశ అత్యున్నత కార్యాలయాన్ని సంస్థలను గౌరవించే భారత తొలి ఆదివాసీ గిరిజన కుమార్తె పట్ల పూర్తిగా గౌరవం లేకపోవడాన్ని తెలియజేస్తుంది" అని మంత్రి ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి తన కుటుంబంపైనే ఉందని ఆరోపించారు. వారికి రాజ్యాంగం సంప్రదాయాలు ఉమ్మడి మర్యాదలపై గౌరవం లేదని అన్నారు.

కంటి చూపుతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు

మెదక్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి):కంటి చూపుతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు కార్యక్రమం ఒక వరం లాంటిదని 18 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవలసినదిగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవయవాలలో అన్నిటికన్నా ప్రధానమైనది కళ్ళని , ఏ చిన్న సమస్య వచ్చిన, కళ్ళు మసకగా కనిపించిన వెంటనే కంటి వెలుగు శిబిరాలలో వైద్య పరీక్షలు చేయించుకోవలసినదిగా సూచించారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందుల, ఐ డ్రాప్స్, కంటి అద్దాలు పూర్తి ఉచితంగా ఇస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆమె సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాది పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

సీసీ టీవీల ఏర్పాటు, నిర్వహణలో దేశంలోనే అగ్రస్థానం తెలంగాణ

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు . ప్రభుత్వ సహకారంతో సీసీ టీవీల ఏర్పాటు, నిర్వహణలో తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తుండడం వల్ల రాష్ట్రంలో శాంత భద్రతలు అదుపులో ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం కేసీఆర్ నేతృత్వంలో పోలీస్ శాఖకు అధునాతన వాహనాల ను సమకూర్చారని , టెక్నాలజీ వ్యవస్థను మరింత బలోపేతం చేశారని కొనియాడారు. సీసీ టీవీల ఏర్పాటుతో నేరాల దర్యాప్తు, నేరాల నియంత్రణ సులభతరమైందని వెల్లడించారు.రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్య లేకపోవడం వల్లే సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. డీజీపీ అంజని కుమార్ మాట్లాడుతూ పోలీసులు నిబద్ధత, సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, జీహెచ్ఎంసీ మేయర్ విజయ లక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

'పర్యాటక పూర్తిప్యాకేజీ'గా 50 గమ్యస్థానాలు అభివృద్ధి చేయబడతాయి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:కనీసం 50 గమ్యస్థానాలను ఎంపిక చేసి పర్యాటకం యొక్క పూర్తి ప్యాకేజీగా అభివృద్ధి చేస్తామని కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ రోజు పార్లమెంటులో 2023-2024 కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెడుతూ ప్రకటించారు. ఇంటిగ్రేటెడ్, ఇన్నోవేటివ్ విధానాన్ని ఉపయోగించి ఛాలెంజ్ మోడ్ ద

క్రీడా యువజన విభాగానికి నిరాశే మిగిల్చిన కేంద్ర బడ్జెట్

-ఈ కేటాయింపులతో ఖేలో - ఇండియా ఎలా సాధ్యం?

- కేంద్ర బడ్జెట్ పై సాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ స్పందన

హైదరాబాద్ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్):కేంద్ర బడ్జెట్లో క్రీడారంగానికి యువజన సంక్షేమ విభాగానికి ఇచ్చిన ప్రాధాన్యత అత్యంత విచారకరమని సైట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభిప్రాయపడ్డారు.×28 రాష్ట్రాలు 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇండియా పథకం కింద కేవలం 1000 కోట్లు మాత్రమే కేటాయించడం క్రీడారంగాన్ని విస్మరించడమే..గత బడ్జెట్లో కేటాయించిన కేటాయింపులన్నీ బిజెపి పాలిత ప్రాంతాలలోనే ఖర్చు చేస్తూ తెలంగాణ లాంటి రాష్ట్రాలను విస్మరించారని ఆయనఆవేదన వ్యక్తం చేశారుకే లో ఇండియా నిర్ణీత లక్ష్యాలు కు అనుగుణంగా కేటాయింపులు లేవని ఆశయాలు ప్రకటించడంలో పదాడంబరం చూపిస్తూ భారీగా ఆశల్ని కల్పిస్తూ బడ్జెట్లో మాత్రం అరకొర కేటాయింపులు సమంజసం కాదని అన్నారు.ఒలంపిక్స్ మరియు అంతర్జాతీయ పోటీల్లో భారత దేశ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్న నేపథ్యంలో ఒలంపిక్స్ పోటీలకు కూడా అమృత గడియలు ఎప్పుడు వస్తాయో కేంద్ర ప్రభుత్వం ప్రకటించకపోవడంబాధాకరమనీ ఆయన అన్నారు.గత తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వము క్రీడా, యువజన రంగాన్ని పూర్తిగా విస్మరించింది.ఇప్పటివరకు మనకు స్పష్టమైన సమగ్రమైన జాతీయ క్రీడా మరియు యువజన విధానం లేకపోవడం బాధాకరంగ్రామీణ యువత, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించలేదు.ఈ బడ్జెట్ లో నైనా క్రీడా రంగానికి యువతకు గ్రామీణ యువత ఉపాధి కార్యక్రమాలకు మంచి జరుగుతుందని భావించాము కానీ నిరాశే మిగిలింది.యువజన క్రీడా విధానాన్ని గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఇబీబి, ఇనీజూఎ ,జూజీబబివ లాగ అనురరిస్తూ పూర్తిగా క్రీడారంగానే విస్మరించారని లక్ష్యాలు వ ా ం డ ్ డ ం లేదు..నిర్ణయించిననిర్ణయించిన లక్ష్యాల విషయంలో ప్రగతి లేదు, నూతన మార్పుల పట్ల స్పష్టమైన వైఖరి లేకుండా మోడీ ప్రభుత్వం చాలా గుడ్డిగా వ్యవహరించిందని ఆయన విమర్శించారు.పతకాలు సాధించిన తర్వాత ప్రోత్సాహకాలు అభినందనలు కుండాపతకాలు సాధించే విధంగా ప్రోత్సాహకాలు ఉండాలని స్పష్టమైన జాతీయ క్రీడ యువజన విధానం ఉండాలని అందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ ఆయన తెలిపారు.క్రీడాప్రోత్సాహకాల విషయంలో క్రీడారంగా అభివృద్ధి విషయంలో తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ బడ్జెటు పేదలకు ప్రాధాన్యాన్ని ఇస్తున్నది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:భారతదేశం యొక్క 'అమృత కాలం' లో తొలి బడ్జెటు అయినటువంటి ఈ బడ్జెటు అభివృద్ధి చెందిన భారతదేశం ఆకాంక్షల ను మరియు సంకల్పాల ను నెరవేర్చేందుకు ఒక గట్టి పునాది ని వేసింది అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ బడ్జెటు వంచితుల కు ప్రాథమ్యాన్ని కట్టబెట్టిందని, మరి ఇది ఆకాంక్షభరిత సమాజం, పేద ప్రజలు, పల్లె వాసులు, ఇంకా మధ్య తరగతి ప్రజానీకం ల యొక్క కలల ను నెరవేర్చడం కోసం పాటుపడుతుంది అని కూడా ఆయన అన్నారు.

ఒక చరిత్రాత్మకమైనటువంటి బడ్జెటు ను ఇచ్చినందుకు ఆర్థిక మంత్రి ని మరియు ఆమె జట్టు ను ప్రధాన మంత్రి అభినందించారు. వడ్రంగులు, కమ్మరులు, స్వర్ణకారులు, కుమ్మరులు, శిల్పులు వంటి సాంప్రదాయక చేతి వృత్తుల వారు మరియు ఇతర అనేక మంది దేశాని కి సృష్టికర్త గా ఉన్నారు అని ప్రధాన మంత్రి అన్నారు. "మొట్ట మొదటిసారి గా దేశం ఈ ప్రజల కఠోర శ్రమ మరియు సృజనల కు ప్రశంసా అన్నట్లుగా అనేక పథకాల తో ముందుకు వచ్చింది. వీరికి శిక్షణ ను ఇవ్వడాని కి, రుణాల ను మంజూరు చేయడాని కి, మార్కెట్ పరం గా సమర్థన ను అందించడాని కి తగిన ఏర్పాట్లు జరిగాయి. పిఎమ్ విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ అంటే, అదే.. సంక్షిప్తం గా 'పిఎమ్-వికాస్'.. కోట్ల కొద్దీ విశ్వకర్మల జీవితాల లో ఒక పెద్ద మార్పు ను తీసుకు రానుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

నగరాల మొదలుకొని గ్రామాల లో మనుగడ సాగిస్తున్న మహిళల నుండి, ఉద్యోగాలు చేసుకొనే వారు మొదలుకొని గృహిణుల వరకు చూస్తే ప్రభుత్వం జల్ జీవన్ మిశన్, ఉజ్జ్వల యోజన మరియు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తదితర ముఖ్యమైన చర్యల ను చేపట్టింది అని ప్రధాన మంత్రి తెలిపారు. ఈ చర్య లు మహిళ ల సంక్షేమాని కి మరింత అండదండల ను అందిస్తాయని ఆయన అన్నారు. అమిత సామర్థ్యం కలిగినటువంటి రంగాల లో ఒక రంగం అయిన మహిళా స్వయం సహాయ సమూహాల ను మరింత గా బలపరచడం జరిగిందా అంటే గనక అద్భుత కార్యాల ను సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు. కొత్త బడ్జెటు లో మహిళ ల కోసం కొత్త గా ఒక ప్రత్యేకమైన పొదుపు పథకాన్ని ప్రారంభించడం తో మహిళా స్వయం సహాయ సమూహాల విషయం లో ఒక కొత్త పార్శ్వాన్ని జత పరచినట్లు అయిందని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, ఇది మహిళల ను ప్రత్యేకించి సామాన్య కుటుంబాల లోని గృహిణుల ను బలోపేతం చేస్తుందన్నారు.

ఈ బడ్జెటు సహకార సంఘాల ను గ్రామాలు ప్రధానమైనటువంటి ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధి కి ఒక ఆధారం గా తీర్చిదిద్దుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ౮

పభుత్వం సహకార రంగం లో ప్రవంచం లోనే అతి పెద్దది అయినటువంటి ఆహార నిలవ పథకాన్ని రూపొందించిందని ఆయన చెప్పారు. కొత్త ప్రాథమిక సహకార సంఘాల ను ఏర్పాటు చేయడాని కి ఉద్దేశించిన ఒక మహత్వాకాంక్ష యుక్త పథకాన్ని బడ్జెటు లో ప్రకటించడమైంది. ఇది వ్యవసాయం తో పాటు గా పాడి రంగం తో పాటు చేపల ఉత్పత్తి రంగం పరిధి ని విస్తరింపచేస్తుంది, అంతేకాక రైతులు. పశుపోషణ లో నిమగ్నం అయిన వారు మరియు మత్స్యకారులు కూడా వారి ఉత్పత్తుల కు మెరుగైన ధర లను అందుకొంటూరు అని ఆయన అన్నారు.

డిజిటల్ పేమెంట్స్ యొక్క సాఫల్యాన్ని వ్యవసాయ రంగం లో సైతం ఆచరణ లోకి తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి నొక్కిపలికారు. ఈ బడ్జెటు డిజిటల్ ఏగ్రికల్చర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ విషయం లో ఒక పెద్ద ప్రణాళిక తో ముందుకు వచ్చింది అని ఆయన అన్నారు.

ప్రపంచం చిరుధాన్యాల అంతరా జ్జీయ సంవత్సరాన్ని జరుపుకొంటోం దని ప్రధాన మంత్రి చెప్తూ, భారతదేశం లో అనేకమైనటువంటి పేరుల తో ఎన్నో రకాల చిరుధాన్యాలు ఉన్నాయన్న సంగతి ని ప్రస్తావించారు. చిరుధాన్యాలు ప్రపంచవ్యాప్తం గా అనేక కుటుంబాల చెంత కు చేరుతూ ఉన్నాయి అంటే మరి అలాంటప్పుడు చిరుధాన్యాల కు ప్రత్యేకమైన గుర్తింపు అనేది అవసరం అని ప్రధాన మంత్రి అన్నారు. ''ఈ సూపర్ ఫూడ్ 'శ్రీ-అన్నాని' నకి ఒక కొత్త గుర్తింపు ను ఇచ్చింది" అని ఆయన అన్నారు. దేశం లోని చిన్న రైతులు మరియు ఆదివాసీ వ్యవసాయదారులు ఆర్థికం గా మద్దతు ను అందుకోవడమే కాకుండా దేశం లోని పౌరుల కు ఒక ఆరోగ్యదాయకమైనటువంటి జీవితం కూడా లభిస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఈ బడ్జెటు ఒక సుస్థిర భవిష్యత్తు కై గ్రీన్ గ్రోథ్, గ్రీన్ ఇకానమి, గ్రీన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇంకా గ్రీన్ జాబ్స్ ల కు ఇదివరకు ఎన్నడూ ఎరుగనంతటి స్థాయి లో విస్తరణ కు అవకాశాన్ని ఇస్తుందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "బడ్జెటు లో మేం సాంకేతిక విజ్ఞానాని కి మరియు కొత్త ఆర్థిక వ్యవస్థ కు ఎక్కడలేని ప్రాధాన్యాన్ని ఇచ్చాం. నేటి కాలాని కి చెందిన ఆకాంక్ష భరిత భారతదేశం రహదారులు , రైలు మార్గం , మెట్రో , నౌకాశ్రయాలు , ఇంకా జల మార్గాలు .. ఇలా ప్రతి రంగం లోను ఆధునిక మౌలిక సదుపాయాలు కావాలి అని కోరుకొంటున్నది. 2014వ సంవత్సరం తో పోల్చి చూసినప్పుడు మౌలిక సదుపాయాల లో పెట్టుబడి 400 శాతాని కి పైగా వృద్ధి చెందింది" అని ప్రధాన మంత్రి అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన లో 10 లక్షల కోట్ల రూపాయల అపూర్వమైనటువంటి పెట్టుబడి భారతదేశం యొక్క అభివృద్ధి కి సరికొత్త శక్తి ని మరియు వేగాన్ని ప్రసాదిస్తుంది అని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులు యువత కు వినూత్నమైన ఉద్యోగ అవకాశాల ను కల్పిస్తాయని ఆయన తెలిపారు. వీటి ద్వారా జనాభా లో ఎక్కువ శాతాని కి నవీనమైన ఆదాయ ఆర్జన అవకాశాలు అందివస్తాయి అని ఆయన చెప్పారు.

పరిశ్రమల కు రుణ సమర్థన మరియు సంస్కరణ ల కార్యక్రమం ద్వారా వ్యాపార నిర్వహణ లో సౌలభ్యాన్ని మరింత ముందుకు తీసుకు పోవడం జరిగింది అని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. "ఎమ్ఎస్ఎమ్ఇ ల కోసం 2 లక్షల కోట్ల రూపాయల అదనపు రుణ పూచీకత్తు ను ఇవ్వడమైంది" అని ఆయన అన్నారు. సంభావ్య పన్ను తాలూకు పరిమితి ని పెంచడం అనేది ఎమ్ఎస్ఎమ్ఇ వర్థిల్లడాని కి సహాయకారి అవుతుంది అని ఆయన అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఇ లకు పెద్ద కంపెనీ లు సకాలం లో చెల్లింపులు జరిపేటట్లుగా ఒక కొత్త ఏర్పాటు ను తీసుకు రావడమైంది అని కూడా ఆయన అన్నారు.

2047 వ సంవత్సరం తాలూకు కలల ను పండించుకోవడం లో మధ్య తరగతి కి గల సత్తా ను ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. మధ్య తరగతి ని సశక్తం గా మార్చడం కోసం ప్రభుత్వం గత కొన్నేళ్ళు గా ఎన్నో ముఖ్యమైన నిర్ణయాల ను తీసుకొంది, మరి ఆ నిర్ణయాల వల్ల జీవించడం లో సౌలభ్యం ఒనగూరింది అని ప్రధాన మంత్రి వివరించారు. ఈ సందర్భం లో ఆయన పన్ను రేటుల లో తగ్గింపు తో పాటు పన్ను రేటుల ను సరళతరం చేయడం, పారదర్శకత ను తీసుకు రావడం గురించి, ప్రక్రియల ను వేగవంతం చేయడం గురించి ప్రముఖం గా ప్రస్తావించారు. ప్రధాన మంత్ర చివర గా "మా ప్రభుత్వం ఎప్పుడూ మధ్య తరగతి వెన్నంటి నిలచింది; వారికి పన్నుల వరం గా భారీ సహాయాన్ని అందించింది" అంటూ ముగించారు.

ఫోన్ ట్యాపింగ్ కాదు.. రికార్డింగ్: మాజీ మంత్రి బాలినేని

అమరావతి ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు, ఆరోపణలపై సీఎంతో చర్చించామని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రేపటిలోగా నియోజకవర్గానికి కొత్త ఇంఛార్జ్‌ను నియమిస్తామని తెలిపారు. సీఎం జగన్ తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి భేటీ అనంతరం ఆయన మాట్లాడారు. కోటంరెడ్డి మిత్రుడితోనే ఫోన్ ట్యాపింగ్ కాదు.. రికార్డింగ్ అని నిరూపిస్తామన్నారు. ఆయన భయపడినట్లున్నారని, అయినా నిరూపిస్తామని బాలినేని స్పష్టం చేశారు. పార్టీ నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్న తర్వాత ఫోన్ ట్యాపింగ్ అంటూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా వైసీపీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆ పార్టీ నాయకత్వం దృష్టి సారించిందన్నారు.కాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గత కొంతకాలంగా వ్యవహరిస్తున్న తీరు సంచలనంగా మారింది. అధికార పార్టీకి చెందిన కోటంరెడ్డి.. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగానే ఆయన వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని తాడేపల్లికి పిలిచిన సీఎం జగన్.. ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాను చేస్తున్న ఆరోపణలకు సంబంధించి కోటంరెడ్డి.. సీఎం జగన్‌కు వివరణ ఇచ్చినట్టుగా తెలిసింది. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన కోటంరెడ్డి.. సమస్యలను పరిష్కరిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వంపై తానెక్కడా విమర్శలు చేయలేదని చెప్పారు. అధికారుల నుంచి సహకారం లేదనే మాటకు కట్టుబడి ఉంటానని చెప్పారు.ఈ పరిణామం తర్వాత అంతా సద్దుమణిగిందని వైసీపీ శ్రేణులు భావించాయి. అయితే తాజాగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఇంటలిజెన్స్ అధికారులు నిఘా పెట్టారని సంచలన ఆరోపణలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారన్నారనీ.. ఈ విషయం తనకు ముందు నుంచే తెలుసని అన్నారు. రహస్యాలు మాట్లాడుకొనేందుకు తనకు వేరే ఫోన్ ఉందన్నారు. తన వద్ద 12 సిమ్ కార్డులున్నాయని చెప్పారు. ఫేస్ టైమర్ , టెలిగ్రాం కాల్స్‌ను పెగాసెస్ రికార్డు చేయలేదని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోలీసులనుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. అధికార పార్టీకి చెందిన తనపై ఎందుకు నిఘా పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. అవసరమైతే తనపై నిఘా కోసం ఐపీఎస్ అధికారిని నియమించుకోవాలని వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెబుతున్నట్టుగా ఉన్న ఓ ఆడియో వైరల్‌గా మారింది. తన అనుచరులతో మాట్లాడుతూ కోటంరెడ్డి ఈ వాఖ్యలు చేసినట్లు సమాచారం.

కేంద్ర బడ్జెట్‌ను స్వాగటించిన స్వదేశీ జాగరణ్ మంచ్

-ఇది భారతదేశ ఆర్థిక స్థిరత్వాన్ని, సమ్మిళిత అభివృద్ధిని సూచిక

-భారతదేశం వచ్చే 25 సంవత్సరాలలో పయనించే మార్గానికి పునాది

హైదరాబాద్ ఫిబ్రవరి 2,(ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ); 45 లక్షల కోట్ల అంచనాతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 2023-24 యూనియన్ బడ్జెట్ ను స్వదేశీ జాగరణ్ మంచ్ స్వాగతిస్తున్నట్లు స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణా విభాగం ప్రాంత ప్రచార ప్రముఖ్ కేషవ్ సోని తెలిపారు గురువారం హైదరాబాద్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇది భారతదేశ ఆర్థిక స్థిరత్వాన్ని, సమ్మిళిత అభివృద్ధిని సూచించే విధంగా ఉందన్నారు. కరోనా మహమ్మారి మరియు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగ మనంలో ఉండగా,వీటికి సంబంధం లేకుండా భారత ఆర్థిక వ్యవస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6.8% ఆర్థిక వృద్ధి సాధిస్తుందని అంచనాలు వెలువడడం భారత దేశ దృఢమైన ఆర్థిక నిర్మాణానికి చిహ్నం . 2023-24 కేంద్ర బడ్జెట్ భారతదేశం వచ్చే 25 సంవత్సరాల లో పయనించే మార్గానికి పునాది నిర్మించిందని పేర్కొన్నారు.సమ్మిళిత వృద్ధి మరియు అభివృద్ధితో భారతీ యుల జీవన విధాన నాణ్యతను మెరుగుపరచడం "అమృత్ కాల్" లక్ష్యం. ఈ బడ్జెట్ తో అభివృద్ధి యొక్క సంపన్నమైన ఫలాలు ప్రజలందరికీ అందు తాయి?ముఖ్యంగా యువత మరియు సమాజంలోని విస్మరించబ డిన వర్గాలపై ఈ బడ్జెట్ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ బడ్జెట్ సమతుల్యంగా , నిర్మాణాత్మకంగా , మరియు భారత దేశ భవిష్యత్ కు ఆశాజనకంగా ఉందని స్వదేశీ జాగరణ మంచ్ అభిప్రాయ పడుతుం ది . ప్రతిపాదిత బడ్జెట్ అమృత్ కాల వ్యవధిలో యువత సామర్థ్యాన్ని వెలికితీయడం, బలమైన మరియు స్థిరమైన స్కూల-ఆర్థిక మూలాలను కలిగి ఉండడం ద్వారా ఉద్యోగాల సృష్టికి మరియు ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందన్నారు. అంత్యోద యలో భాగంగా బలహీన గిరిజన సమూహాలను వృద్ధి లోకి తేవడానికి, ఆర్థిక వ్యవస్థలో చివరి వ్యక్తిని చేరుకోవడానికి 'సప్తఋషి'గా వర్ణించబడిన, ఏడు ప్రాధాన్యతలతో కూడిన బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రధానమంత్రి విశ్వకర్మను ఉటంకిస్తూ జ్ఞాన సమాజాన్ని తయారు చేసేందుకు కుల వృత్తులను ప్రోత్సహించడానికి 'యువశక్తి'ని లక్ష్యంగా చేసుకుని నూతన పథకాలను ప్రవేశ పెట్టడం ప్రశంసనీయమని అన్నారు.కర్బన ఉద్గారాలను సున్నాకు తీసుకురావడానికి మరియు భారతీయుల రోజువారీ ఆర్థిక కార్యకలాపాలలో భాగంగా మరియు పర్యావరణ అనుకూల ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర బడ్జెట్ ప్రత్యేకంగా గ్రీన్ గ్రోత్‌పై దృష్టి సారించిందని,ఈ బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా విస్తరించిన సంచార జాతులను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి, ఆర్థిక వ్యవస్థలోకి చేర్చేందుకు తొలిసారిగా 'ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్' కోసం రూ. 15,000 కోట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.యుఎన్ఓ 2023 సంవత్సరాన్ని మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. భారతదేశం అతిపెద్ద ఉత్పత్తి దారుగా, రెండవ అతిపెద్ద ఎగుమతిదారునిగా ఉండటం ద్వారా ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల కేంద్రంగా ఉంది. కేంద్ర బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన 'శ్రీ అన్న'పథకంద్వారా మినుములను మరియు చిరు ధాన్యాలను ప్రోత్సహించడం జరుగుతుంది. దీంతో దేశవ్యాప్తంగా ముఖ్యంగా మినుములను పండిస్తున్నరైతులందరూ లబ్ధి పొందనున్నారు. అలాగే అత్యంత పోషక విలువలున్న మిల్లెట్లను తీసుకోవడం ద్వారా ప్రజల ఆహార వినియోగ విధానం క్రమంగా మారుతుందని తెలిపారు.జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ ద్వారా ఇంధన పరివర్తనలతో, రాష్ట్ర ప్రభుత్వాలను హరిత వృద్ధి దిశగా ప్రోత్సహించినందుకు ప్రధానమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు . పురుగు మందులతో వచ్చే వ్యాధులను తగ్గించడానికి మరియు ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఒక కోటి మంది రైతులు సహజ వ్యవసాయాన్ని అనుసరించేలా ఈ బడ్జెట్ గ్రీన్ గ్రోత్‌పై దృష్టి సారించడం అద్భుతమైన పరిణామన్నారు.దేశంలోని ఒప్పంద వివాదాలను పరిష్కరించేందుకు ఎంఎస్ఎంఇ లకు ఉపశమనం కలిగించే వివాద్ సే విశ్వాస్-1 మరియు వివాద్ సే విశ్వాస్-2ని ప్రవేశపెట్టడం ద్వారా బడ్జెట్ ఎంఎస్ఎంఇ ల వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. స్టార్టప్‌లపై దృష్టి సారించింది మరియు ప్రపంచంలోని స్టార్ట్-అప్‌ల కోసం భారతదేశాన్ని మూడవ అతిపెద్ద పర్యావరణ వ్యవస్థగా పేర్కొంది. ఎంఎస్ఎంఇ ల కోసం బడ్జెట్ వ్యయం మెరుగుపరచబడింది మరియు ఉత్పత్తి అనుబంధిత ప్రోత్సాహక పథకం కారణంగా ఎంఎస్ఎంఇ ల పనితీరు ఆశాజనకంగా ఉంది. ఖఒఎ బడ్జెట్ వ్యయం కూడా ప్రధానంగా పెరిగిందన్నారు.వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపును సంవత్సరానికి రూ. 5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచడాన్ని స్వదేశీ జాగరణ మంచ్ స్వాగతిస్తుంది, ఇది దేశంలోని మధ్య-ఆదాయ వర్గం మరియు వేతన వర్గాలకు ఉపశమనం కలిగిస్తుంది. ఇది వారి జీవన నాణ్యత మరియు జీవన శైలి మెరుగుదలకు దోహదపడుతుందన్నారు.మూలధన వ్యయం ను 13.7 లక్షల కోట్ల వరకు పెంచడాన్ని స్వదేశీ జాగరణ్ మంచ్ అభినందిస్తుంది. ఇది సమీప భవిష్యత్తులో రెట్టింపు ప్రభావాన్ని చూపుతుంది. మౌలిక సదుపాయాల కల్పన, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు మొదలైన వాటి విస్తరణ వల్ల దేశం , యువతరం ఆర్థిక ప్రయోజనాలను పొందుతారన్నారు.మొత్తంగా 2023-24 కేంద్ర బడ్జెట్ సమ్మిళిత వృద్ధి దిశలో , నిర్మాణాత్మకంగా మరియు దేశ భవిష్యత్ కు ఆశా జనకంగా ఉందని స్వదేశీ జాగరణ మంచ్ అభిప్రాయ పడుతూ స్వాగతిస్తుందన్నారు.ఈ సమావేశంలో శ్రీనాథ్, (ఎస్జేఎం- తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సంపర్క్ ప్రముఖ్), అశోక్ (ప్రాంత సహ సయోజక్), సి.ఏ హన్మంద్లు (ప్రాంత కొశాధికారి), సి.ఏ ముకేష్ (సికింద్రాబాద్ విభాగ్ ప్రముఖ్) ఉకేషవ్ సోని(ప్రాంతప్రచార ప్రముఖ్) తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా ఏర్పడనున్న 157 కొత్త నర్సింగ్ కాలేజీలు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:సుసంపన్నమైన, సమ్మిళిత భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు వీలుగా , అలాగే అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాల వారికి, పౌరులకు ప్రత్యేకించి యువత, మహిళలు, రైతులు, ఒబిసిలు, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తరగతుల వారికి అందే విధంగా కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ 2023'24 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటు ముందుంచారు.

కొత్త నర్సింగ్ కళాశాలలు:

ఇండియా '100 దార్శనికతకు అనుగుణంగా , అమృత్ కాల్‌లో దేశంలో 2014 నుంచి ఏర్పడిన 157 మెడికల్ కళాశాలల ప్రాంతాలలో 157 కొత్త కాలేజీలను ఏర్పాటు చేయనున్నారు.

సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్ :

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, తన బడ్జెట్ ప్రసంగంలో సికిల్‌సెల్ అనీమియా మిషన్ ను ప్రకటించారు. దీనిద్వారా దీనికి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పిస్తారు. 0నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్కులలో ఈ వ్యాధి ప్రభావిత గిరిజన ప్రాంతాలలో స్క్రీనింగ్ పరీక్షలునిర్వహిస్తారు. వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, రాష్ట్రప్రభుత్వాల సహకారంతో కౌన్సిలింగ్ ఏర్పాట్లు చేస్తారు.

పరిశోధనలకు అందుబాటులో ఐసిఎంఆర్ ప్రయోగశాలలు:

వైద్యరంగంలో పరిశోధనలను , ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఎంపికచేసిన ఐసిఎంఆర్ ప్రయోగశాలలను పబ్లిక్, ప్రైవేటు మెడికల్ కాలేజీల ఫాకల్టీలకు ,ప్రైవేటు రంగ పరిశోధన,అభివృద్ధి బృందాలకు అందుబాటులో ఉంచుతారు.

ఫార్మా రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు

ఫార్మాసూటికల్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన కార్యక్రమాన్ని సెంటర్ ఫ్ ఎక్సలెన్స్ లద్వారా చేపట్టడం జరుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. "మనం ప్రత్యేకించి ప్రాధాన్యతా రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మనం పరిశ్రమరంగాన్ని ప్రోత్సహించవలసిఉంది "అని ఆమె అన్నారు.

వైద్యపరికరాలకు సంబంధించి ప్రత్యేకించి మల్టీడిసిప్లినరీ కోర్సులు:

భవిష్యత్ దృష్టికలిగిన మెడికల్ టెక్నాలజీల అవసరాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి

శ్రీమతి నిర్మలా సీతారామన్, వైద్యరంగంలో అత్యధునాతన పరికరాల తయారీ అవసరమని అన్నారు.ఇందుకు వైద్యపరికరాలకు సంబంధించి మల్టీడిసిప్లినరీ ప్రత్యేక కోర్సుల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నైపుణ్యం గల మానవ వనరులు భవిష్యత్ మెడికల్ టెక్నాలజీలకు అందుబాటులోకి తెచ్చేందుకు, తయారీ రంగానికి , పరిశోధనకు వీలుగా ప్రస్తుత సంస్థలలో వీటికి మద్దతు ఇవ్వనున్నట్టు తెలిపారు.

బడ్జెట్ 2023-24 ఆయుష్ సేవలు మరియు శాస్త్రీయ పరిశోధనలను పెంచడానికి ప్రధాన ప్రాధాన్యతనిస్తుంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:ఈ రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2023-24 బడ్జెట్‌లో జాతీయ ఆరోగ్య పర్యావరణ వ్యవస్థలో ఆయుష్ వ్యవస్థను సమగ్రపరచడంపై భారత ప్రభుత్వం దృష్టి సారించింది. ఆయుష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్ కేటాయింపులు మొత్తం 20 శాతం పెరిగి రూ.3647 కోట్లకు చేరాయి. ఆయుష్ రీసెర్చ్ కౌన్సిల్స్ ద్వారా ఆయుష్ సిస్టమ్స్‌లో నిర్ధారణ ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించడంపై కూడా బడ్జెట్‌లో ఉద్ఘాటించారు.

మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇటీవల ఆయుర్వేదానికి సంబంధించిన డేటాబేస్ యొక్క నిర్ధారణ ఆధారిత ఉత్పత్తి అవసరం గురించి మాట్లాడారు, ఇది ఆధునిక విజ్ఞాన పారామితులను పూర్తి చేస్తుంది. ఆయుష్ రీసెర్చ్ కౌన్సిల్స్ మరియు ఇన్‌స్టిట్యూట్‌లకు పెరుగుతున్న బడ్జెట్ కేటాయింపులు అదే నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి.

కేంద్ర ప్రాయోజిత జాతీయ ఆయుష్ మిషన్ (నామ్)కు బడ్జెట్ కేటాయింపులు రూ. 800 కోట్ల నుంచి రూ. 1200 కోట్లకు 50 శాతం పెరిగాయి. ఆయుష్ హాస్పిటల్స్ మరియు డిస్పెన్సరీల ఉన్నతీకరణ ద్వారా అందరికీ అందుబాటు లో తక్కువ ఖర్చుతో కూడిన ఆయుష్ సేవలను అందించడం, వైద్య ఆరోగ్య సదుపాయాలను వైద్య ఉ శ్రేయస్సు కేంద్రాలు గా (ఊచిఐ) ఉన్నతీకరణ చేయడం ద్వారా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ మరియు ఆయుష్ సౌకర్యాల సహ-స్థానంపై ఎన్ ఏ ఎం, పీ హెచ్ సీ లు, సీ హెచ్ సీ లు ఉ డీ హెచ్ ల

రాజీమార్గమే రాజమార్గం: కోయిన్ని శంకర్రావు

ఖమ్మం, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు 12 వ తారీఖున ఖమ్మం కోర్టు నందు జరగబోయే లోకదాలత్ గురించి కొనిజర్ల మండలంలోని తనికెళ్ళ అమ్మపాలెం రాజ్య తండా గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్రావు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ పంచాయతీ ఆఫీసులలో రైతు వేదికలలో కంటి వెలుగు జరిగే క్యాంపుల వద్ద స్కూల్ పిల్లల ద్వారా టీచర్స్ ద్వారా కూడా మెసేజ్ పంపించడం జరిగింది. మరియు కరపత్రాలు అంటించడం జరిగింది.

ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్న కేసులు యాక్సిడెంట్ కేసులు ఇతర చలానా కేసులు ఇరువర్గాలు రాజి పడినట్లయితే 12 వ తారీకు అటుపంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చని రాజీమార్గమే రాజమార్గమని పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థినిలు మరియు ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్స్ మరియు వారి బృందం గ్రామ ప్రజలు అందరూ పాల్గొనడం జరిగింది.

అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:నగరాలను 'రేపటి స్థిరమైన నగరాలు'గా మార్చేందుకు పట్టణ ప్రణాళిక సంస్కరణలు మరియు చర్యలను చేపట్టేందుకు రాష్ట్రాలు మరియు నగరాలను ప్రోత్సహిస్తారు. దీని అర్థం భూ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం, పట్టణ మౌలిక సదుపాయాల కోసం తగిన వనరులు, రవాణా-ఆధారిత అభివృద్ధి, పట్టణ భూమి యొక్క మెరుగైన లభ్యత మరియు స్థోమత మరియు అందరికీ అవకాశాలు. ఈ రోజు పార్లమెంట్‌లో 2023-24 కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ కేంద్ర ఆర్థిక ڈ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని తెలిపారు.

అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్

ప్రాధాన్య రంగ రుణ లోటును ఉపయోగించుకోవడం ద్వారా అర్బన్‌స్ట్రాక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్)ను ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీనిని నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నిర్వహిస్తుంది మరియు టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో పట్టణ మౌలిక సదుపాయాలను సృష్టించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు ఉపయోగిస్తాయి.

మునిసిపల్ బాండ్లకు నగరాలను సిద్ధం చేయడం

మునిసిపల్ బాండ్ల రుణ అర్హతను మెరుగుపరచడానికి నగరాలను ప్రోత్సహిస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. ప్రాపర్టీ ట్యాక్స్ గవర్నెన్స్ సంస్కరణలు, పట్టణ మౌలిక సదుపాయాలపై రింగ్ ఫెన్సింగ్ యూజర్ ఛార్జీల ద్వారా ఇది జరుగుతుంది.

పట్టణ పారిశుద్ధ్యం

అన్ని నగరాలు, పట్టణాల్లో సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాల్వలను 100 శాతం యాంత్రికంగా తొలగించి మ్యాన్ హోల్ నుంచి మెషీన్ హోల్ మోడ్ కు మార్చేందుకు వీలు కల్పిస్తారు. పొడి, తడి చెత్త శాస్త్రీయ నిర్వహణపై మరింత దృష్టి సారించడం జరుగుతుంది.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

-యూజెడబ్ల్యూఏ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్.

-యుజేడబ్ల్యుఏ రాష్ట్ర కో-కన్వీనర్‌గా కే. యాకయ్య యాదవ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి):జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూజెడబ్ల్యూఏ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ అన్నారు. యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యుజేడబ్ల్యుఏ) తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి చెందిన కొమ్మనబోయిన యాకయ్య యాదవ్ ను యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యుజేడబ్ల్యుఏ) రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ నియమించారు.

ఈ సందర్భంగా యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూజెడబ్ల్యూఏ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతనంగా నియమకమైన కోమ్మన బోయిన యాకయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని.... ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూజెడబ్ల్యుఏ ను బలోపేతం చేస్తానని.... వర్కింగ్ జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా రాత్రనకా పగలనకా సమస్య పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పుష్పలంకరణ వేడుకలో పరికపల్లి



ఖమ్మం, ఫిబ్రవరి 2:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామ పంచాయతీ అనంతారం గ్రామానికి చెందిన మోచర్ల రమేష్ కుమార్తెల పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కొనిజర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీనివాస్, పెద్దగోపతి గ్రామ వైస్ సర్పంచ్ దొడ్డ బాబు, మత్స్యశాఖ సెక్రటరీ దేవరకొండ కొండలు, నక్క కిషోర్, మత్స్యకారుల డైరెక్టర్ దుంపల కిషోర్, జెట్టి కృష్ణ, అగస్టిన్, సిద్దు, ఎల్లయ్య, వెంకటరమణ, పెద్దగోపతి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఊటుకూరు రంజిత్, చిన్నారులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

తాను ఉంటే వైసీపీలో ఉంటా.. లేదంటే ఇంట్లో కూర్చుంటా..

- వైసీపీ ఎమ్మెల్యే మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత

గుంటూరు ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గుంటూరు జిల్లా ప్రత్తిపాడు వైసీపీ ఎమ్మెల్యే మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత పార్టీ మార్పుపై వస్తున్న వార్తలపై స్పందించారు. తాను పార్టీ మారతానని.. టీడీపీ లేదా జనసేనల్లో చేరుతున్నట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఆమె హాట్ కామెంట్స్ చేశారు. తాను వైసీపీని వదిలి వేరే పార్టీలో చేరుతున్నట్టు వచ్చిన వార్తలను ఖండించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ ఎక్కడ టికెట్ ఇస్తే అక్కడ నుంచి పోటీ చేస్తానన్నారు.తాను ఉంటే వైసీపీలో ఉంటాను లేదంటే ఇంట్లో కూర్చుంటాను తప్ప మరే పార్టీలో చేరేది లేదని సుచరిత స్పష్టం చేశారు. ఇటీవల పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ భర్త ఎటు వైపు భార్య కూడా అటు వైపు నడవడం ధర్మమని.. భవిష్యత్తులో ఆయన ఎటు నడిస్తే తాను అటు నడుస్తానని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ మార్పుపై సుచరిత స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు.

తాను వైసీపీలో ఉంటానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. అయితే ఎమ్మెల్యేలపై ఇంటెలిజెన్స్ రిపోర్టు ఇవ్వడం సాధారణమని చెప్పారు.మేకతోటి సుచరిత గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుంచి మొదటిసారి 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. ఆ తర్వాత వైఎస్ జగన్ వైసీపీ ఏర్పాటు చేశాక 2011లో వైసీపీలో చేరారు. ఆయనకు మద్దతుగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. 2012 ఉప ఎన్నికలో ప్రత్తిపాడు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ 2019లో వైసీపీ తరఫున సుచరిత విజయం సాధించారు.

మేకతోటి సుచరిత .. వైఎస్ జగన్ తొలి మంత్రివర్గ విస్తరణలో కీలకమైన హోంశాఖను దక్కించుకున్నారు. అయితే జగన్ రెండో మంత్రివర్గ విస్తరణలో ఆమె పదవి పోయింది.మొదటి కేబినెట్ విస్తరణలో ఉన్న దళిత నేతలందరినీ కొనసాగించి తనను మాత్రమే తొలగించడంపై అప్పట్లో ఆమె కినుక వహించారు. మొదటి విడత మంత్రివర్గ విస్తరణలో ఉన్న దళిత నేతలు ఆదిమూలపు సురేష్ నారాయణ స్వామి తానేటి వనితను కొనసాగించి తనను మాత్రమే తొలగించడం పట్ల సుచరిత తీవ్ర మనస్తాపానికి గురయినట్టు వార్తలు వచ్చాయి. దీంతో సుచరితను వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షురాలిగా నియమించారు.

అయితే ఆమె ఆ పదవిలో అసంతృప్తిగానే ఉన్నారని టాక్ నడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్ష పదవి నుంచి ఆమెను వైసీపీ అధిష్టానం తప్పించింది.

ఆ బాధ్యతలను మాజీమంత్రి డొక్కా మాణిక్యవం ప్రసాద్ కు అప్పగించింది.

మరోవైపు ఆదాయపన్ను శాఖలో ఉన్నతాధికారిగా ఉన్న సుచరిత భర్త దయాసాగర్ ప్రస్తుతం పదవీవిరమణ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆయన ఎంపీ పదవికి పోటీ చేయొచ్చనే టాక్ నడుస్తోంది. అయితే వైసీపీలో కాకుండా టీడీపీలోకి వస్తారని.. టీడీపీ తరఫున బాపట్ల ఎంపీగా పోటీ చేస్తారని వార్తలు వచ్చాయి. సుచరిత సైతం వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరతారని టాక్ నడిచింది ఈ వార్తలపై సుచరిత తాజాగా స్పష్టత ఇచ్చారు

ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఢిల్లీ మద్యం స్కామ్ లో ఈడీ దాఖలు చేసిన రెండో ఛార్జ్‌షీటులో తన పేరుండటంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. అవినీతికి వ్యతిరేకంగా ఈడీ పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వాలను కూల్చడానికి ఈడీ పనిచేస్తోందని ఆరోపించారు. ఈడీ ఛార్జ్‌షీట్ మొత్తం కల్పితమన్నారు?. ఈడీ ఇప్పటివరకూ 5 వేలకు పైగా ఛార్జ్‌షీట్లు దాఖలు చేసిందని, అయితే ఇప్పటివరకూ ఎంతమందికి శిక్షలు పడ్డాయో చెప్పాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.మరోవైపు ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఈడీ దాఖలు చేసిన రెండో ఛార్జ్‌షీటులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వైసీపీ ఎంపీ మాగుంట పేర్లున్నాయి. సమీర్ మహేంద్రు స్టేట్‌మెంట్‌లో కేజ్రీవాల్ పేరు వెల్లడైంది. ఇప్పటికే విచారించిన వారి జాబితాలో అలాగే ఆధారాలను ధ్వంసం చేసిన వారిలో కూడా కవిత పేరును ప్రస్తావించారు. ఢిల్లీ ఒబెరాయ్ హోటల్‌లో జరిగిన సమావేశాల్లో కవిత పాల్గొన్నట్లుగా ఛార్జిషీట్‌లో ఈడీ అధికారులు తెలిపారు. మొత్తం 17 మంది నిందితులపై ఈడీ అభియోగాలు మోపింది. ఢిల్లీ మద్యం స్కామ్ డబ్బులను గోవా ఎన్నికల్లో ఆప్ ఉపయోగించిందని ఈడీ తమ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఇప్పటికే నిందితుల ఆస్తులు అటాచ్ చేసింది. వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన విజయ్ నాయర్ ఇళ్లను అటాచ్ చేసింది. అలాగే దినేష్ అరోరా రెస్టారెంట్‌ను, అమిత్ అరోరా ఆస్తులను కూడా అటాచ్ చేసింది. ఈ కుంభకోణం కేసులో దక్షిణాది నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన కొందరు నేతలకు హవాలా మార్గంలో ముడుపులు అందినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పునరుద్ఘాటించింది. మద్యం పాలసీ కుంభకోణంలో సిండికేట్ కారణంగా ఢిల్లీ సర్కారుకు రూ. 2,873 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు చార్జ్‌షీట్‌లో స్పష్టంచేసింది. ఈ కేసులో సమీర్ మహేంద్రుపై ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు(ఏ1)గా సమీర్ మహేంద్రు ఉండగా.. మద్యం వ్యాపారి బినయ్ బాబు, అమిత్ అరోరా, దక్షిణాదికి చెందిన విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, పి.శరత్ చంద్రారెడ్డిలను అరెస్టు చేసిన విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. ఈ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి/ఎక్సైజ్ మంత్రి మనీశ్ సిసోడియాతో పాటు 14 మందిని నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు గుర్తుచేసింది. భారీ ఎత్తున అక్రమార్జనకు లోపభూయిష్టంగా విధానాన్ని రూపొందించారని తెలిపింది. హోల్‌సేలర్ల లాభాలను 12 శాతానికి నిర్ణయించారని, అందులో 6 శాతం మేరకు తిరిగి ముడుపులుగా చెల్లించాలనుకున్నారని, అందుకోసం ఖాతా పుస్తకాలను కూడా తారుమారు చేశారని వెల్లడించింది. ఈ కుట్రలో ఆప్‌కు మొత్తం రూ. 100 కోట్ల ముడుపులు అందాయని తెలిపింది. సమీర్ మహేంద్రు రూ. 295.45 కోట్ల మేర నేరానికి పాల్పడ్డారని, ఈ మేరకు సాక్ష్యాధారాలు లభించాయని ఈడీ పేర్కొన్నట్లు కోర్టు స్పష్టం చేసింది.

ఆరు నూరు అయినా మూడు రాజధానులు సాధనే లక్ష్యం -వైసీపీ చాణక్య రాజకీయం

అమరావతి ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆరు నూరు అయినా మూడు రాజధానులతో ఏపీలో రాజకీయంగా పై చేయి సాధించాలని వైసీపీ చూస్తోంది. అమరావతి రాజధానిని నామమాత్రం చేయడం ద్వారా చంద్రబాబుకు చరిత్రలో ఎలాంటి ప్లేస్ లేకుండా చేయాలన్న ఉద్దేశ్యం ఉంది. అదే సమయంలో మూడు రాజధానులు అంటే మూడు ప్రాంతాలలోనూ పార్టీ బలాన్ని శాశ్వతంగా పటిష్టం చేసుకోవడం విపక్షానికి ఇక నో చాన్స్ అనేలా పరిస్థితిని తీసుకురావడం అన్నదే వైసీపీ చాణక్య రాజకీయం.అందుకే మూడు రాజధానుల విషయంలో వైసీపీ గట్టి పట్టుదలగా ఉంది. ఈ ధైర్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాజాగా ఢిల్లీ టూర్ లో తొందరలోనే విశాఖకు తాను షిఫ్ట్ అవుతున్నాను అని చెప్పేశారు. అంతే కాదు మూడు రాజధానుల విషయంలో క్లారిటీ ఇచ్చేశారు. విశాఖ ఏపీకి రాజధాని అని కూడా గట్టిగా చెప్పేశారు.అయితే ఈ విషయం ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉంది. అమరావతి ఏకైక రాజధాని అని హై కోర్టు గత ఏడాది మార్చిలో తుది తీర్పు ఇచ్చింది.

దాన్ని ఆరు నెలల ఆలస్యంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ ద్వారా చాలెంజి చేసింది. ఇక సుప్రీం కోర్టులో గత నెల 31న జరుగుతుంది అనుకున్న విచారణ అయితే జరగలేదు. ఇదిలా ఉంటే అనేక సంక్లిష్టమైన విషయాలు ఉండడంతో విచారణ అన్నది జాప్యం అవుతుంది అని అంటున్నారు.

ఈ కేసుకు సంబంధించి ప్రతివాదులే వందలలో ఉన్నారు. అందరి అఫిడవిట్లూ కోర్టుకు చేరితే తప్ప ఈ కేసు విచారణ ఒక పట్టాన సాగదు. అయితే ఇది ఎంతకాలం పడుతుంది ఏంటి అంటే చాలా సున్నితమైన వ్యవహారాలు చాలా ఉన్నాయని అంటున్నారు. అటు ప్రభుత్వాన్ని నమ్మి భూములు ఇచ్చిన రైతులు ఉన్నారు. వారి సమస్య చాలా కీలకంగా ఉంది. అదే టైం లో ప్రభుత్వానికి ఉన్న అధికారాలు కూడా కొట్టి పారేయడానికి లేదు

దాంతో ఈ కేసులో లోతైన విచారణ జరుగుతుందని న్యాయ నిపుణులు అంటున్నారు. అదే టైం లో తీర్పు రావడానికి కూడా చాలా టైం పట్టవచ్చు అని అంటున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఏప్రిల్ లోగా తుది తీర్పు వస్తుందని ఆశిస్తోంది. అందుకోసమే చకచకా ఏర్పాట్లు చేసుకుంటోంది.

ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అనుకున్నట్లుగా విశాఖను రాజధానిగా చేసుకుని పాలించడానికి 2023 చివరి గడువు గా వైసీపీ పెద్దలు భావిస్తున్నారు.

అయితే సుప్రీం కోర్టు తీర్పు వచ్చినా అది సర్కార్ వాదనకు అనుకూలంగా రాకపోతే ఏమి చేస్తారు అన్న డౌట్లు ఉన్నాయి.

హై కోర్టు పేర్కొన్నట్లుగా అమరావతి ఏకైక రాజధాని అని సుప్రీం కోర్టు కూడా సమర్థిస్తే అపుడు ప్రభుత్వం ముందు ఉన్న ఆప్షన్లు ఏమిటి అన్న దాని మీద చర్చ సాగుతోంది. అయితే ప్రభుత్వం ఈ విషయంలో ఏమి చేయబోతోంది అన్న దాని మీద మాజీ మంత్రి కొడాలి నాని ఒక హింట్ ఇచ్చారు అని అంటున్నారు.

ఒకవేళ తీర్పు తమకు వ్యతిరేకంగా వస్తే అసెంబ్లీ అధికారాల మీద రాజధాని ఒకటి కాదు మూడుగా మార్చుకోవడానికి వెసులుబాటు కల్పించుకునేలా కేంద్రంతో ఒప్పించి విభజన చట్టంలోనే సవరణలు తెచ్చేలా వత్తిడి తెస్తామని ఆయన చెబుతున్నారు. అంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మీదనే భారం వేసి అటు నుంచి నరుక్కు రావాలని చూస్తున్నారు అన్న మాట. రాజధానిని నిర్ణయించే అధికారం రాష్ట్రాలకే ఉండాలని ఇప్పటికే వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజ్యసభలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టారు.అపుడు దాని మీద బీజేపీతో ఒత్తిడి పెట్టించి ఆమోదింపచేయడం ద్వారా వైసీపీ తాను అనుకుంటున్న మూడు రాజధానులను సాధిస్తుంది అని అంటున్నారు. అయితే బీజేపీ ఏపీ శాఖ చూస్తే అమరావతికే తమ మద్దతు అంటోంది. అందువల్ల కేంద్ర బీజేపీ దీనికి ఒప్పుకోకపోతే ఏమవుతుంది అన్న మాట కూడా ఉంది. అయితే దీనిని ఎన్నికల అజెండాగా చేసి మూడు రాజధానులకు ఏ పార్టీ అయితే మద్దతు ఇస్తుందో ఆ పార్టీక తమ ఎంపీలు ఎన్నికల అనంతరం మద్దతుగా ఉంటారని వైసీపీ గట్టిగా చెప్పవచ్చు అంటున్నారు.

అయితే జాతీయ పార్టీలైన బీజేపీ కాంగ్రెస్ రెండూ అమరావతి రాజధానికే మద్దతుగా ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన బీయారెస్ కూడా అమరావతి ఏకైక రాజధాని అంటోంది. మొత్తానికి చూస్తే వైసీపీ ప్లాన్ బీ ఎంతవరకు సక్సెస్ అవుతుంది అన్నది చూడాల్సి ఉంది.

నెల్లూరు రూరల్ ఇంచార్జిగా ఎంపీగా ఆదాల ప్రభాకర్ రెడ్డి?

అమరావతి, ఫిబ్రవరి 2:ఏపీలో నెల్లూరు జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు సృష్టించిన కల్లోలంతో ఆ పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. తమ ఫోన్లను తమ ప్రభుత్వమే ట్యాప్ చేయిస్తోందని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అంశాన్ని తేల్చాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నట్టు చెబుతున్నారు.అలాగే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తాను వైసీపీలో కొనసాగబోనని తేల్చిచెప్పడంతో ఆయన స్థానంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జిగా నెల్లూరు ఎంపీగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. సాయంత్రంలోగా దీనిపై ప్రకటన రావచ్చని చెబుతున్నారు.ఇప్పటికే నెల్లూరు జిల్లా పరిణామాలపై సీఎం జగన్.. ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ ముఖ్య నేత సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులతో చర్చలు జరిపారు. నెల్లూరు వ్యవహారాన్ని ఇక సాగదీయడం మంచిది కాదని.. ఫుల్ స్టాప్ పెట్టాలని జగన్ నిర్ణయించినట్టు టాక్.ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జీగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి సోదరుడు ఆనం విజయ్ కుమార్ రెడ్డి పేర్లు తెరమీదకొచ్చాయి. అయితే ఆదాల ప్రభాకర్ రెడ్డి వైపే సీఎం జగన్ మొగ్గు చూపుతున్నట్టు చెబుతున్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 2 సాయంత్రం అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ తో మరోసారి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైసీపీ నెల్లూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస్ రెడ్డి భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో ఆదాల ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ ఇంచార్జిగా నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ను కలుస్తున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించడం గమనార్హం. ముఖ్యమంత్రి ఏ బాధ్యత అప్పగించినా చేయటానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు.మరోవైపు పార్టీకి డ్యామేజ్ చేసే స్థాయి కోటంరెడ్డికి లేదని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. జగన్ దయతోనే కోటంరెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యాడన్నారు. జగన్ ఎవరికి టికెట్ ఇస్తే వాళ్ళే గెలుస్తారన్నారని తేల్చిచెప్పారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని శ్రీధర్ రెడ్డి నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటాను అని సవాల్ విసిరారు. తాను చేసిన ఛాలెంజ్కు కోటంరెడ్డి నుంచి సమాధానం లేదని గుర్తు చేశారు. ఆయన స్నేహితుడే ఫోన్ సంభాషణలు రికార్డ్ చేశాడని కోటంరెడ్డికి కూడా తెలుసన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఖమ్మం ఫస్ట్

- హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ

- కృషి చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులను అభినందించిన మంత్రి

ఖమ్మం, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): 'స్వచ్ఛసర్వేక్షణ్' లో దేశంలోనే ఖమ్మం ఫస్ట్ ప్లేస్ దక్కటం పట్ల స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ ర్యాంకింగుల్లో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలు సత్తాచాటాయని అన్నారు. కేంద్ర జలశక్తి శాఖ.. దేశవ్యాప్తంగా మొత్తం 44పట్టణాలకు త్రీస్టార్ రేటింగ్ ఇవ్వగా.. అందులో 187.35శాతం మార్కులతో ఖమ్మం జిల్లా దేశంలోనే మొదటిస్థానాన్ని కైవసం చేసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.122.57మార్కులతో భద్రాద్రి జిల్లా ఐదోస్థానంలో నిలిచిందని, స్వచ్ఛసర్వేక్షణ్‌లో ఖమ్మం జిల్లాకు ప్రథమస్థానం రావడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామ పంచాయతీల నిర్వహణలో ఖమ్మం జిల్లా దేశంలోనే ఆదర్శంగా నిలవడం గర్వంగా ఉందన్నారు. గతేడాది డిసెంబరు 1వ తేదీ వరకు ఉన్న గణాంకాల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం 2023 స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాంకులను బుధవారం ప్రకటించిన నేపద్యంలో ఖమ్మం కు చోటు దక్కడం అధికారులు, సిబ్బంది కృషి పట్ల మంత్రి వారిని అభినందించారు.

అదానీ గ్రూప్ కంపెనీలకు ఇచ్చిన రుణాల వివరాలను తెలియజేయాలి

-అన్ని బ్యాంకులను కోరింది భారతీయ రిజర్వు బ్యాంక్

ముంబై ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్: అదానీ గ్రూప్ కంపెనీలకు ఇచ్చిన రుణాల వివరాలను తెలియజేయాలని భారతీయ రిజర్వు బ్యాంక్ అన్ని బ్యాంకులను కోరింది. ఈ గ్రూప్ కంపెనీల క్యుములేటివ్ మార్కెట్ వాల్యుయేషన్‌లో 100 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోవడంతో ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ విషయాన్ని ప్రభుత్వ, బ్యాంకింగ్ వర్గాలు ధ్రువీకరించినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. అయితే ఆర్బీఐ అధికారికంగా దీనిపై స్పందించలేదు. ఈ కంపెనీల యజమాని గౌతమ్ అదానీ పెట్టుబడిదారుల్లో ఆందోళనను తగ్గించేందుకు ఓ వీడియో స్టేట్‌మెంట్‌ను విడుదల చేశారు. అయినప్పటికీ, స్టాక్ మార్కెట్లో అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల పతనం గురువారం కూడా కొనసాగింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ సెకండరీ షేర్ సేల్ ను ఉపసంహరించుకున్న తర్వాత ఈ గ్రూపులోని అత్యధిక లిస్టెడ్ కంపెనీలు 5 శాతం, 10 శాతం పతనమై, లోయర్ సర్క్యూట్స్‌ను తాకాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 8 శాతం మేరకు పతనమైంది. అదానీ పోర్ట్స్, ఎస్ఈజెడ్ 3 శాతానికి పైగా పతనమయ్యాయి. మిగిలిన అన్ని లిస్టెడ్ కంపెనీలు - అదానీ విల్మర్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్ - లోయర్ సర్క్యూట్స్‌ను తాకాయి. ఎన్‌డీటీవీ కూడా ప్రారంభంలో లోయర్ సర్క్యూట్‌ను తాకింది. అదానీ యాజమాన్యంలోని అంబుజ, ఏసీసీ మాత్రం ఈ ట్రెండ్‌కు విరుద్ధంగా 1-5 శాతం మేరకు పెరిగాయి.అమెరికన్ షార్ట్ సెల్లర్ ఫర్మ్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ గత వారం విడుదల చేసిన నివేదిక అదానీ గ్రూప్‌ను పతనం చేసింది. ఈ గ్రూప్ అప్పులు విపరీతంగా ఉన్నాయని, స్టాక్ మేనిప్యులేషన్

ఏడుపాయల జాతరలో మహాశివరాత్రి వేడుకలు

మెదక్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): మహాశివరాత్రి పర్వ దిన సందర్భంగా ఈ నెల 18 నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే ఏడుపాయల జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులందరు సమిష్టితో పనిచేయాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జాతర నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 8 సంవత్సరాల నుండి విజయవంతంగా జాతరను నిర్వహిస్తున్నామని, ఈ 9వ సారి జాతర నిర్వహణకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరు సమిష్టి సహకారంతో పనిచేయాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలోనే మూడు రోజుల పాటు నిర్వహించే అతి పెద్ద ఏడుపాయల జాతరకు కరోనా భయం లేదు కాబట్టి ఈ సంవత్సరం జిల్లా నలుమూలల నుండే గాక పొరుగు జిల్లాలైన హైదరాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ తదితర జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల నుండి 8 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశముందని అన్నారు. రహదారుల పై జాతరకు సంబంధించి హోర్డింగ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నాగసానిపలి, పోతంశెట్టిపల్లి ఇరు ప్రాంతాల నుండి భక్తులు వచ్చే అవకాశమున్నందున చక్కటి బ్యారీ కేడింగ్ , లైటింగ్, పార్కింగ్, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి పోలిసు కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలన్నారు.

అదేవిధంగా మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధిక సంఖ్యలో టాయిలెట్స్, బట్టలు మార్చుకొనుటకు గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు స్నానమాచరించుటకు విరివిగా షవర్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలన్నారు. దుమ్ము, దూళి లేవకుండా ప్రతి రోజు రోడ్లపై నీళ్లు చల్లాలని, విద్యుత్ లో అంతరాయం లేకుండా చూడాలని, నీటి ప్రవాహ ప్రాంతంలో, స్నానమాచరించే ప్రాంతంలో, బ్రిడ్జిల వద్ద గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు అంబులెన్స్ లు, అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్, బ్లీచింగ్ ,క్లోరినేషన్, ఫాగింగ్ వంటివి చేయాలన్నారు. బస్టాండు నుండి దేవస్థానం వరకు ఉచితంగా మినీ బస్సులు, పోలిసు ఆధ్వర్యంలో 10 ఆటోలు నడపాలని సూచించారు. బందోబస్తు విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా జాతరలో అడ్డదిడ్డంగా టెంట్ లు వేయకుండా నిరోదించాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పవిత్ర దైవకార్యంగా భావిస్తూ గత మాదిరే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమిష్టి గా పనిచేస్తూ రెండు రోజుల ముందుగా అన్ని ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. గత జాతరలో శానిటేషన్ బాగా చేశారని ఈ సారి కూడా లేబర్ ను ఎక్కువ పెట్టుకొని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, జాతరలో శౌచాలయాలు, మంచినీటి సౌకర్యం, షవర్లు, ఆలయ ప్రవేశ ద్వారం తదితర వాటిని భక్తులు గుర్తించే విధంగా మ్యాప్ లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దర్శనం క్యూ లైన్, ప్రసాదం, కొబ్బరి కాయల దగ్గర ఇబ్బందులు కలుగకుండా చూడాలని, జాతర లోపల, బయట ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చూడాలని, భక్తుల కాలక్షేపానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, పండల్స్, ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ నెల 17 నుండే పోలిసు బందోబస్తులో ఉండాలని, సి.సి. కెమెరాలు కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి పర్యవేక్షించాలని అన్నారు. గజ ఈతగాళ్ళు లైఫ్ జాకెట్లతో భక్తులు స్నానమాచరించే ప్రాంతాల్లో అప్రమత్తం ఉండాలన్నారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసే జాయింట్ వీల్స్, రంగుల రాట్నం పటిష్టత చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈ .ఓ. శ్రీనివాస్, ఆర్.డీ .ఓ. సాయి రామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.-

ఫిబ్రవరి 4న "పంచామృతం దిశగా"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:"పంచామృతం దిశగా " కార్యక్రమాన్ని 2023 ఫిబ్రవరి 4 న మనేసర్ లో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే ప్రారంభిస్తారు. హర్యానా లోని మనేసర్ ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ (ఐసిఎటి) లో "పంచామృతం వైపు" కార్యక్రమం జరుగుతుంది. కాప్ 26 లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'పంచామృతం" పై చేసిన ప్రకటనలకు అనుగుణంగా దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమ రంగానికి ప్రోత్సాహం అందించి, అభివృద్ధి సాధించడానికి మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఐసిఎటి ఇంక్యుబేషన్ సెంటర్ ను కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే, సహాయ మంత్రి శ్రీ క్రిషన్ పాల్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ రంగానికి చెందిన ప్రముఖులు,నీతి ఆయోగ్, ఎంహెచ్ఐ, ఎంఓఆర్టీహెచ్, ఎంఎన్ఆర్ఈ, ఎంవోఈఎఫ్సీ, ఎంవోపీ, ఎంఓపీ అండ్ ఎన్జీ, విద్యావేత్తలు, స్టార్టప్ లు, విద్యార్థులు పాల్గొంటారు.

పీఎల్ఐ-ఆటో, పీఎల్ఐ- ఏసీసీ, ఫేమ్, క్యాపిటల్ గూడ్స్ రంగంలో ఎంహెచ్ఐ పథకాలు అమలు జరుగుతున్న తీరు చర్చించేందుకు ఆటోమోటివ్ పరిశ్రమ, ఎంహెచ్ ఐ అధికారులతో ప్రత్యేక చర్చా కార్యక్రమం జరుగుతుంది. హరిత, పరిశుద్ధ ఇంధన వినియోగం కోసం అమలు జరుగుతున్న చర్యలు, కర్బన ఉద్గారాలు తగ్గించడానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తదితర అంశాలు కార్యక్రమంలో చర్చకు వస్తాయి. కర్బన ఉద్గారాల విడుదల తగ్గించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తోంది. హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు, జీవ ఇంధనాలు ,గ్యాస్ ఇంధన వాహనాల కోసం సాంకేతికతలను అభివృద్ధి చేసే అంశంపై సాంకేతిక సదస్సులు జరుగుతాయి. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అమలు చేయడానికి అమలు చేయాల్సిన విధానం, నియంత్రణ వ్యవస్థపై కార్యక్రమంలో చర్చలు జరుగుతాయి. దీని ఆధారంగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందుతుంది.

ఐసీఏటీ ఇంక్యుబేషన్ సెంటర్ స్టార్టప్ లను ప్రోత్సహించడంతో పాటు మార్కెట్ కు సిద్ధంగా ఉన్న ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో వారికి తోడ్పాటు అందిస్తుంది.

ఐసీఏటీలో అందుబాటులో ఉన్న టెస్టింగ్, సర్టిఫికేషన్ మౌలిక సదుపాయాలను ప్రతినిధులకు వివరిస్తారు.

ప్రజా సమస్యలు వెలికితీసి పరిష్కరింపజేయడంలో మీడియా పాత్ర మరువలేనిది

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

- 'ఐవి 34 న్యూస్ చానల్' క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): ప్రజా సమస్యలు వెలికితీసి అధికారులు, ప్రజాప్రతినిధుల చేత పరిష్కరింపజేయడంలో మీడియా పాత్ర మరువలేనిదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 'ఐవి 34 న్యూస్ చానల్'కు చెందిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... గతంలో మీడియా ద్వారా ప్రపంచంలో అనేక గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. యావత్ ప్రపంచ దేశాలు తక్షణ సమాచారంతో అప్రమత్తంగా ఉంటున్నాయని అది మీడియా ద్వారానే సాధ్యమన్నారు. నేడు చేతిలో ఇమిడి ఉన్న సెల్ ఫోన్ ద్వారా అనేక వార్తలు మీడియా ద్వారా నిమిషాల వ్యాధిలోని తెలుసుకోగలుగుతున్నామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలను, అధికారులను అప్రమత్తం చేసేందుకు మీడియా పాత్ర ఎంతో గొప్పదని, ఇంకా సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. పత్రికలు తెరచి చూసే సమయం లేని ఈ రోజుల్లో డిజిటల్ వ్యవస్థ అవసరం ఉందని ఈ దిశగా పత్రికారంగం అడుగులు వేయాలని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధికారులు పాలకుల దృష్టికి తీసుకురావడంలో మీడియా ఎంతో కాలంగా చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అనంతరం 'ఐవి 34 న్యూస్ చానల్' ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వేర్పుల నాగేశ్వరావు, మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పల్నాటి శివకుమార్ "ఐవి 34 న్యూస్ ఛానల్" క్యాలెండర్లను టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధానకార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, యూనియన్ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ఉత్కంఠం శ్రీనివాస్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, జీవన్ రెడ్డి, రోశిరెడ్డి, పానకాలరావు, తోట గణేష్, బచ్చలకూరి వెంకటేష్, జి. కుమార్, బండి కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వర్గానికి చెందిన బాలబాలికలకు ఉన్నత విద్యను

మెదక్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన బాలబాలికలకు ఉన్నత విద్యను అందజేస్తున్నదని డా. డి.నరసింహులు RLC (రీజనల్ లెవల్ కో-ఆర్డినే టర్) సంయుక్త జిల్లా మెదక్ టెఫ్రీస్ అన్నారు. విద్య, విద్యార్థుల కోసం మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల స్థాపన ప్రమోషన్ ఉద్దేశ్యంతో అమలు చేయబడింది మరియు మెదక్ సంయుక్త జిల్లాలో మొత్తం 32 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలు అద్భుతమైన స్థాయిలో నడుస్తున్నాయి మరియు ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తారు.ఇది ఉచితంగా ఇవ్వబడుతుంది.అదే సమయంలో, ఈ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాల విద్యార్థులకు, ఇతర సబ్జెక్టులతో పాటు మైనారిటీ విద్యార్థులకు దీనియాత్, అరబ్బీ బోధిస్తారు.10వ లేదా 11వ మరియు 12వ తరగతి వరకు విద్యార్థులకు సరైన కోణంలో మార్గనిర్దేశం చేసేలా వారికి భవిష్యత్తు అద్భుతం గా ఉండేటట్లు ఉన్నత విద్యను సాధించడానికి ఉత్తమ సలహాలు కూడా అందిస్తారు. ఉమ్మడి మెదక్ జిల్లా లో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి నుండి 10వ తరగతి,ఇంటర్ వరకు విద్యను అందిస్తున్నారని డా. డి. నర్సింలు ప్రెస్ నోట్ లో పేర్కొన్నారు .

అంతేకాకుండా, మైనారిటీ కళాశాలల విద్యార్థులు కూడా ఎంపిసి గ్రూపుల ద్వారా విద్యనభ్యసిస్తున్నారు. ఎంపిసి చదివే విద్యార్థులకు హెచ్ఎల్సి కంపెనీ ఉద్యోగావకాశంతో పాటు ఉన్నత విద్య ను కూడ అందిస్తున్నారు. BiPC, CEC, HEC.విద్యను అందిస్తున్నారు. తెలంగాణ సెక్రటరీ ముహమ్మద్ షెఫ్యూల్ల ఆధ్వర్యంలో టెఫ్రీస్ ఆధ్వర్యంలో పాఠశాలలు మరియు కళాశాలలు పెద్ద ఎత్తున నడుస్తున్నాయి మరియు విద్యార్థులు IIT.NEET. JEE లో శిక్షణ పొందుతున్నారు.డా. డి. నరసింహులు మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో అత్యుత్తమ వసతి, భోజన సదుపాయాలతో పాటు వారి ఇతర ముఖ్య కార్యక్రమాల ద్వారా మెరుగైన విద్యను అందిస్తున్నామని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల విద్యా ఫలితాలు అద్భుతం.మెదక్లోని కళాశాలలు అద్భుతంగా ఉన్నాయి. పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు ఇతర సాంస్కృతిక పోటీ కార్యక్రమాలలో కూడా అద్భుత ప్రదర్శనలు ఇచ్చి బహుమతులు గెలుచుకున్నారు. డా.డి నరసింహులు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాతో సహా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో బాలికలకి,బాలురకి పాఠశాలలు మరియు కళాశాలలలో అడ్మిషన్లు జరుగుతున్నాయి. అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో స్వీకరించబడతాయి. పాఠశాలలు మరియు కళాశాలలు ఉన్న ప్రాంతంలోని ప్రజలు నేరుగా పాఠశాలలు మరియు కళాశాలలను సంప్రదించవచ్చు. ప్రిన్సిపాల్. మీరు బిఎతీవతిబ.ని సంప్రదించడం ద్వారా అడ్మిషన్ల వివరాలను కూడా పొందవచ్చు మరియు మీరు ఎతీవతిబ వెబ్సైట్ లిలిలిబిబితీతీబబిబిశ్రీజీజీజీజీజీనీనీనీతిని నుండి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారు అతి ముఖ్యమైన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా వీలైనంత త్వరగా తమ ప్రవేశాన్ని పొందాలి ఈ పాఠశాలలు మరియు కళాశాలలలో అడ్మిషన్ల కోసం వారు ఒక్క పైసా కూడా ఖర్చు చేయనవసరం లేదు, పుస్తకాలు, యూనిఫాంలు, వసతి మరియు ఆహారం అన్నీ ఉచితం. సమాజం యొక్క బాధ్యతగల మిత్రులు కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేను కోరుతున్నాను. మైనారిటీ బాలురు మరియు బాలికలు తమ ప్రాంతాల్లోని పాఠశాలలు మరియు కళాశాలల్లో వారి భవిష్యత్తును మెరుగుపర్చడానికి ప్రతి రంగంలో అభివృద్ధి పొందగలరు.. ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలకు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆర్ఎల్సీ డా. డి.నరసింహులు సెల్ నంబర్ 98491 48961లో సంప్రదించగలరు.

పిఎం విశ్వకర్మ కౌశల్ పథకంపై కర్రి వేణుమాధవ్ హర్షం

-ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ కు సన్మానం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్

న్యూ డిల్లీ ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బిసి కులాలు,హస్తకళలు, ఇతర వస్తువులను రూపొందించే బీసీ కార్మికుల కోసం ప్రధాన్ మంత్రి విరాసత్ కా సంవర్ధన్ పేరుతో కొత్త పథకాన్ని ప్రకటించారు. దేశంలో సంప్రదాయ హస్తకళలను నమ్ముకొని శతాబ్దాలుగా భారతదేశానికి గుర్తింపు తెచ్చిన వారి సంక్షేమమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించారు. వీరి కోసం తొలిసారి సహాయ ప్యాకేజీని ప్రత్యేకంగా ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక ప్రశంసలు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ విశ్వకర్మ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జాతీయ బిజెపి ఓబీసీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ గారిని ఘనంగా సన్మానించారు. కొత్త పథకం ద్వారా సంపద్రాయ వృత్తులపై ఆధారపడిన విశ్వకర్మ వర్గాల వారిని ఎంఎస్ఎంఇ వాల్యూ చైన్తో అనుసంధానిస్తారు. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పిఎం వికాస్ పథకాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న మైనారిటీలు, శిల్ప కళలను నమ్ముకున్న వారి నైపు ణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించి, వారిని ఎంటర్ప్రెన్యూర్స్గా మార్చడంపై దృష్టి సారిస్తుంది. ఇందుకు అవసరమైన శిక్షణను అందిస్తుంది. స్కిల్ డెవలప్మెంట్ ఉ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్కిల్ ఇండియా మిషన్'తో పాటు స్కిల్ ఇండియా పోర్టల్ తో ఇంటిగ్రేట్ అవుతూ ఈ పథకం అమలవుతుంది..

పినపాక నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

- చిరుమళ్ళ గ్రామంలోని సమ్మక్క-సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు

- ఆలయభివృ పినపాక నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

- చిరుమళ్ళ గ్రామంలోని సమ్మక్క-సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు

- ఆలయభివృద్ధికి రూ.లక్ష విరాళం

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 2 (నేటినిజం ప్రతినిధి) :పినపాక :

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు కొత్తగూడెం జిల్లాలోని పినపాక పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కరకగూడెం మండలం చిరుమళ్ళ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క-సారక్క మినీ మేడారం జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో నిర్వాహకులు పొంగులేటిని ఘనంగా సత్కరించారు. ఆలయభివృద్ధి నిమిత్తం రూ. లక్షను కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. అనంతరం కరకగూడెం మండలంలోని సమత్ బటుపల్లి, పినపాక మండలం నీతంపేట, అశ్వాపురం మండలం మొండికుంట, ఆనందాపురం, బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డి పాలెం, సారపాక, బూర్గంపహాడ్, సోంపల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. పలు శుభకార్యాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

నూతన కరీంనగర్ కమిషనర్‌ను కలిసిన వసంత్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): నూతనంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన ఎల్. సుబ్బారాయుడు ను బుధవారం ఓ కి నా వా కరాటే సంస్థలు అధినేత,తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ స్పోర్ట్స్ కరాటే చైర్మన్ కె . వసంత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జీ20 ఆతిథ్యం, అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంపై నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సంగారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి, ఫిబ్రవరి 02(నేటి నిజం ప్రతినిధి) చిరు ధాన్యాల వినియోగంపై అందరూ అవగాహన కలిగి ఉండలాని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి అన్నారు.

కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని పేర్కొన్నారు. చిరు ధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. యువత చిరు ధాన్యాల వాడకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్ షిప్ అండ్ సస్టేనబిలిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జీ20 సమావేశానికి భారత దేశం అధిత్యం ఇవ్వడం మనకు గర్వకారణమని అన్నారు. అందరూ ఆధునికీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణ మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి దగ్గరగా జీవించాలని సూచించారు.

డీడీఎన్ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ చిరు ధాన్యాలకు ప్రాచ్యురం పెంచడంలో ముందంజలో ఉండడం భారత్ కు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు.

చిరు ధాన్యాల ప్రాముఖ్యత, చిరు ధాన్యాల విస్తీర్ణం తగ్గడానికి కారణాలు, సాగు విధానం, చిరు ధాన్యాల ఉపయోగాలు, పోషకాలు, విలువ జోడింపు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలోజిల్లా యువజన శాఖ అధికారి రామచందర్ రావు, తారా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, సుబేదార్ మేజర్ సురేంద్ర గురన్, నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి జీ. కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీష్, శివాదీప్తి, అభిజిత్, సిద్దులు, ఇలిఇ సభ్యులు వెంకటేశం, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు అనిల్ రెడ్డి, సాయిరాం, అజయ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి...!

-ధరణి లో పెండెన్సీ లేకుండా క్లియర్ చేయాలి.

-భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, ఫిబ్రవరి 02(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశం నిర్వహించి భూ సేకరణ, స్ట్రే బిట్స్, భూ సమీకరణ, ధరణి, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం, తదితర అంశాలపై అభినవు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి డివిజన్ వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, ఆయా భూములకు సంబంధించి అవార్డు పాస్ చేసి భూమిని స్వాధీనం చేయాలని సంబంధిత ఆర్డిఓ లకు సూచించారు. ఎలాంటి సమస్యలు లేకుండా త్వరితగతిన భూసేకరణ పూర్తి కావాలన్నారు.

సంగమేశ్వర, బసవేశ్వర, నేషనల్ హైవే 161 లకు సంబంధించి భూసేకరణ, స్వాధీనం చేసిన భూమి వివరాలను ఆరా తీశారు. అందుకు సంబంధించి పలు సూచనలు చేశారు.నారాయణఖేడ్ డివిజన్లో కొత్తగా మంజూరైన చెరువులకు సంబంధించి భూమిని స్వాధీనం చేయాలని సంబంధిత తహసిల్దార్ ఆర్డీవోకు సూచించారు.జిల్లాలో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం పై దృష్టి సారించాలని కోరారు. ధరణిలో ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. అన్ని మండలాలకు సంబంధించి రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ పెట్టి పరిష్కరించాలన్నారు.ధరణి సమస్యల పరిష్కారంలో నాగలిగిద్ద, మనూర్ తాసిలారులు బాగా పని చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ఈ నెల 13 లోగా పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. బల్క్ భూ సమస్యలున్న గ్రామాలకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 7 లోగాఓటర్ కార్డ్ కు ఆధార్ అనుసంధానం కనీసం 90 శాతం పూర్తి కావాలన్నారు.చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీలను నోటిఫై చేయాలని ఆర్ డి ఓ లకు సూచించారు. 15 రోజుల పాటు దృష్టి సారిస్తే అన్ని సమస్యలు పరిష్క రించవచ్చన్నారు.ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి అవినాష్ నాయక్,డిప్యూటీ ఇన్స్పెక్టర్స్ ఆఫ్ సర్వే,రెవెన్యూ డివిజనల్ అధికారులు,తసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 2:హైదరాబాదు దమ్మాయిగూడ ప్రాంతంలోని పద్మశాలి టౌన్షిప్ లో కెనాన్ అగ్రో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య విచ్చేసి క్యాలెండరును ఆవిష్కరించారు.

మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, కెనాన్ అగ్రో అధినేత నమిలె నరసింహ, ప్రముఖ కవి, గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, రాష్ట్ర రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జయరాం బర్లపాటి, బిజెపి రజక సెల్ స్టేట్ కన్వీనర్ కొన్నె సంపత్, కరీంనగర్ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్, డాక్టర్ ఏఎస్ రావు నగర్ టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పెద్దాపురం కుమారస్వామి, రజక ఐక్యవేదిక అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్ మరి కొంతమంది నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సారయ్య మాట్లాడుతూ

''సంఘాలన్నీ కలిసికట్టుగా పనిచేస్తూ అణగారిన ప్రజలను చైతన్యపరిచే విధంగా పనిచేయాలి" పిలుపునిచ్చారు.

అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను సారయ్య ఘనంగా సత్కరించారు.

సీఎం కేసీఆర్‌కి ఆహ్వాన పత్రిక అందజేత

ఖమ్మం, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 10వ తేదీన ఖమ్మంలో జరుగనున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోదరుడు పువ్వాడ ఉదయ్ కుమార్ కుమారుడు డా. పువ్వాడ నరేన్ వివాహ రిసెప్షన్ కు హాజరై తమ దీవెనలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని నేడు ప్రగతి భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

మహిళా అభ్యుదయానికి పెద్దపీట : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్, ఫిబ్రవరి 2:మహిళా అభ్యుదయానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం దామెర మండల కేంద్రంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మినీచబోయే మహిళా భవనం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మహిళ భవనం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం కోసం వచ్చిన ఎమ్మెల్యేకి గ్రామ ఆడపడుచులు బతుకమ్మలు, బోనాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందజేస్తున్నదని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు ప్రభుత్వానికి వారధిగా గ్రామైక్య సంఘాలు పని చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐకేపీ ఉద్యోగులకు గౌరవ వేతనాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు.

మహిళా సంఘాలు బ్యాంకింగ్ నెట్‌వర్క్‌గా ఎదగాలని, ఇందు కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఐకేపీ వీవోఏలో మహిళల్లో పొదుపును అలవాటు చేసి వారిని ఆర్థిక క్రమశిక్షణలో పెడుతున్న మహిళా సంఘాల నిర్వాహకుల పాత్ర చాలా గొప్పదని ప్రశంసించారు. నియోజకవర్గంలో 42 గ్రామాలలో మహిళా భవనాలు నిర్మాణ పనులు ప్రారంభించుకున్నట్లు వారు తెలిపారు. త్వరలోనే ప్రతి గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి కృషిచేస్తానని తెలిపారు.

అదే విధంగా సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు కూడా అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల్లో, తండాలలో మంచినీరు, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలు పరిష్కారమయ్యాయని వెల్లడించారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఘనత కేసీఆర్ గారిదన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు పరిస్థితులు, ఆ తర్వాత పరిస్థితులు ప్రజలంతా గమనించాలి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ ది అన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు.

ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): ఎల్లారెడ్డిపేటరూరల్,ఎల్లారెడ్డిపేట,గంభీరావుపేట్ పోలీస్ స్టేటన్లను సందర్శించి స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను,హ అమలు తీరు,ఫంక్షనల్ వర్టికల్స్ ను కోర్ట్ డ్యూటీ,రిసెప్షన్,బ్లూ కోల్ట్ పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు పరిశీలించి,పోలీస్ సిబ్బంది పని తీరు,ప్రజలకు అందుతున్న సేవలు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసుల లక్ష్యం అని పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలను అందించాలన్నారు.. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ నీట్ టర్నవుట్ కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం పొందేలా చేయాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామములలో వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు..సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో బిట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు..ఏకీకృత సేవలకోసం ప్రవేశపెట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ సమర్ధవంతంగా అమలు అయ్యేలా చూడాలన్నారు..పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు..ఎస్పీ వెంట డిఎస్పీ విస్వప్రసాద్, సి.ఐ మోగిలి, ఎస్.ఐ శేఖర్,సిబ్బంది పాల్గొన్నారు..

పోలీసు కమిషనర్‌కు ఎంఐఎం నేతల శుభాకాంక్షల వెల్లువ

కరీంనగర్, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): జిల్లా నూతన పోలీసు కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుబ్బారాయుడు ను గురువారం ఎంఐఎం నగర అధ్యక్షుడు.. తెలంగాణ హజ్ కమిటి సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు.. నాయకులు పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగరం శాంతి సామరస్యానికి చిహ్నమని, గంగా జమున తెహ్ జీబ్ కు ప్రతి రూపమన్నారు. సీపీ గా వచ్చిన సుబ్బారాయుడు కు.. ఈజిల్లాలో గతంలో ఓఎస్డీ గా పని చేసిన అనుభవం ఉందని, శాంతిభద్రతల పర్యవేక్షణ.. పరిరక్షణ కోసం అలుపెరుగకుండా సేవలు అందించాలని కోరారు. నగర ముస్లిం సమాజం పక్షాన, ఎంఐఎం పార్టీ నాటి నుండి నేటి వరకు, శాంతిభద్రతల పరంగా పోలీసు అధికార యంత్రాంగానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించిందన్నారు. నగరంలో ని ఫుట్ పాత్ లపై వ్యాపారం చేసుకునే వీధి వ్యాపారులకు పోలీసు శాఖ ద్వారా ఇబ్బందులు లేకుండా, సహకారాన్ని అందించాలని, రాబోయే రమజాన్ మాసంలో ప్రార్థనల పరంగా, వ్యాపారులకు వ్యాపారం కోసం సమయం కోసం వీలు కల్పించాలని కోరారు., ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ఎంఐఎం ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, సహాయ కార్యదర్శి హాఫిజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, కోశాధికారి సయ్యద్ ఇబ్రహీం బియబాని, కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, ఆతిన, అజర్ దబీర్, డివిజన్ల అధ్యక్షులు ఎండి. సాజిద్, ఫసియుద్దీన్ ఖాలీద్, అన్నేమల్ల నురేష్, జావిద్, బాల్ రాజు, యాఖూబ్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలను విస్మరించిన కేంద్రం : సీపీఐ నేత శ్రీనివాస రావు

వరంగల్, ఫిబ్రవరి 2:కేంద్రం ప్రభుత్వం మరోసారి బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొండి చెయ్యి చూపిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు విమర్శించారు.

కేంద్రం ప్రవేశ పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ పై గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద హనుమకొండలోని కాళోజీ విగ్రహం ఎదుట సీపీఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ పై ఉమ్మడి జిల్లా ప్రజలు పెట్టుకున్న ఆశలు మరోసారి అడియాశలు అయ్యాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం పట్ల, ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్శిటీలను కేంద్రం విస్మరించిందని, విభజన హామీలకు కేటాయింపులు జరుపకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసిందని అన్నారు.

పుస్తకావిష్కరణ చేసిన లీడ్ ఇండియా వ్యవస్థాపకులు శ్రీ సుదర్శనాచార్య జీ

హైదరాబాద్, ఫిబ్రవరి 2: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి రచించిన "జాతీయ అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు" అనే ప్రతిష్టాత్మక పుస్తకాన్ని అబ్దుల్ కాలంతో కలిసి ప్రారంభించిన లీడ్ ఇండియా సహ వ్యవస్థాపకులు శ్రీ సుదర్శనాచార్య జీ ఆవిష్కరించి రచయితను మనస్ఫూర్తిగా అభినందించారు. జాతీయ లీడ్ ఇండియా ఫౌండేషన్ కార్యనిర్వాహక సమావేశంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ మాట్లాడిన సుదర్శనాచార్య జీ పుస్తక రచన ఒక మహా సమాజహిత కార్యమని, జాతీయ అంతర్జాతీయ దినోత్సవాలను క్రోడీకరించడానికి రచయిత పడిన ప్రయాస అపారమని కొనియాడారు. ఈ క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ పుస్తకంలో 225 వరకు దినోత్సవాలను పొందుపరిచి ఒక్కొక్క అంశంలో లోతైన విశ్లేషణలు చేసిన కెప్టెన్ మధుసూదన్ రెడ్డి ప్రజ్ఞ అనన్యసామాన్యమని, అనుసరణీయమని ప్రశంసించారు.

పుస్తక రచయిత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకం తీసుకురావడానికి రెండేళ్ల పాటు కృషి చేశానని, ఒకే పుస్తకంలో 225కి పైగా ముఖ్యమైన జాతీయ అంతర్జాతీయ దినోత్సవాల పూర్వాపరాలను, ఉద్దేశ్యాలను, అవసరాన్ని సరళ భాషలో వర్ణిస్తూ పాఠకులకు అందించే ప్రయత్నం చేశానని తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ ఇండియా కార్యనిర్వాహక సభ్యులు డా: చల్లా గీత, సూర్యకళ, సింగమ రాజు, యస్ యన్ రెడ్డి, ఘ్నానేశ్వర్, రత్నాకర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని రచయితను అభినందించారు.

మృతుడికి నివాళులర్పించిన పరికపల్లి

ఖమ్మం, ఫిబ్రవరి 2: (నేటి నిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామపంచాయతీకి చెందిన తడికమల్ల రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించిన కొణిజర్ల మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీనువాస్, గ్రామ వైస్ సర్పంచ్ దొడ్డ బాబు, పెద్దగోపతి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఊటుకూరి రంజిత్ మరియు మత్స్యకారుల శాఖ సెక్రటరీ దేవరకొండ కొండలు, నక్క కిషోర్, మత్స్యకారుల శాఖ డైరెక్టర్ దుంపల కిషోర్, అగస్టిన్, జెడ్ కృష్ణ, అశోక్ మృతుడి కుటుంబానికి మనోధైర్యాన్ని నిప్పి ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

దుబాయ్‌లో మృతి చెందిన దాసరి వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన గోలి మోహన్

-సహాయ సహాయ సహకారాలు అందిస్తా. మోహన్ గోలి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజవర్గంలోని కథలాపూర్ మండల్ గంభీర్పూర్ గ్రామంలో లంక దాసరి వెంకటేష్ గత కొన్ని సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్ళాడు గత రెండు రోజుల క్రితం దుబాయ్ లో మరణించడజరిగింది.

మరణం విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ గోలి మోహన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మన ధైర్యాన్ని నింపారు దుబాయ్ ఎంబీసీ తో మాట్లాడి తొందరలోనే అమృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించటానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు.

మృతుడికి భార్య

3 సంవత్సరాలు కుమారుడు ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు

బొమ్మన నారాయణ చిన్న కర్మల పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 2: (నేటినిజం ప్రతినిధి): కేటీఆర్ వ్యక్తిగత సహాయకులు బండారి తిరుపతి మామ బొమ్మెన నారాయణ ఇటీవల ,గంభీర్ పూర్ లో ఇటీవల మృతి చెందారు.

గురువారం చిన్న కర్మ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మృతుడు నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వేములవాడస్థానిక సర్పంచ్ శేఖర్, బొమ్మెన సర్పంచ్ తిరుపతి రెడ్డి,తక్కళ్ళ పెల్లి సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముంజ శ్రీనివాస్, మోహన్ రెడ్డి, జలందర్ గౌడ్, శ్యామ్, తదితరులు ఉన్నారు.

సలహాదారుల నియామకంపై ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

అమరావతి ఫిబ్రవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సలహాదారుల నియామకం వ్యవహారంపై ఏపీ హైకోర్టు లో విచారణ జరిగింది. సలహాదారుల నియామకంపై ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సలహాదారులకు జవాబుదారీతనం, బాధ్యత ఏముంటుందని, వారికి నియమ నిబంధనలు, ఎలాంటి ప్రవర్తనా నియమావళి లేదని హైకోర్టు తెలిపింది. సలహాదారుల ద్వారా ప్రభుత్వ సున్నిత సమాచారం కూడా బయటకు వెళ్లే ప్రమాదం ఉందంటూ ఏపీ హైకోర్టు వ్యాఖ్యలు చేసింది.రోడ్డుపై వెళ్లే వ్యక్తిని రాత్రికిరాత్రే సలహాదారుగా నియమించడానికి వీల్లేదని, సలహాదారుల నియామకంపై మార్గదర్శకాలు జారీ చేయబోమని హైకోర్టు కోర్టు వెల్లడించింది. వారికి సంబంధించి రాజ్యాంగబద్ధతను మాత్రమే తేలుస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసినట్లు ఏపీ హైకోర్టు పేర్కొంది.



Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.